PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 238 | విజయవాడ, మంగళవారం 1 ఏప్రిల్ 2025 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 1 April 2025 | Rs

నేడు టెన్త్ 'సోషల్ పరీక్ష'

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పదో తరగతి విద్యార్థులకు మంగళవారం సోషల్ స్టడీస్ పరీక్ష జరగనుంది. ఈ పరీక్షను యథావిధిగా నిర్వహిస్తున్నామని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయ్‌రామరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్న 12:45 గంటల వరకు పరీక్ష ఉంటుందని వెల్లడించారు. పరీక్ష నిర్వహణకు సంబంధించిన అధికారులు ఎలాంటి అపోహలు లేకుండా సజావుగా నిర్వహించాలని సూచించారు.

ముంబయి బోణీ

• నైట్‌రైడర్స్‌పై ఘన విజయం

6

ఏప్రిల్ - జూన్ మరింత హాట్!

• సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు, వడగాలులు కూడా ఎక్కువే : ఐఎండి

న్యూఢిల్లీ : ఏప్రిల్ నుండి జూన్ వరకు భారతదేశంలో సాధారణం కన్నా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని భావిస్తున్నారు. మధ్య, తూర్పు భారతంలో, వాయవ్య మైదాన ప్రాంతాల్లో మరిన్ని రోజులు వడగాడ్పులు వీచే అవకాశం కూడా వుందని భారత వాతావరణ విభాగం (ఐఎండి) సోమవారం తెలిపింది. దేశంలో చాలా ప్రాంతాల్లో ఈ మూడు మాసాలు సాధారణం కన్నా అధికంగా, గరిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. పశ్చిమ, తూర్పు భారతంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం సాధారణ ఉష్ణోగ్రతలు వుంటాయని భావిస్తున్నారు. చాలా ప్రాంతాల్లో కనీస ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా వుండవచ్చునని ఐఎండి చీఫ్ మృత్యుంజయ్ మహాపాత్ర ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఒక పత్రికా సమావేశంలో తెలిపారు.

సాధారణంగా ఏప్రిల్ నుండి జూన్ మధ్యలో భారత్‌లో నాలుగు నుండి ఏడు రోజులు వడగాడ్పులు వీస్తాయి. ఈసారి రెండు నుండి నాలుగు రోజులు అధికంగా వుండవచ్చునని భావిస్తున్నారు. వేసవి కాలంలో వాయవ్య భారతంలో వడగాడ్పులు వీచ్చే రోజుల సంఖ్య రెట్టింపు కావచ్చని గతంలోనే ఐఎండి అధికారి ఒకరు వెల్లడించారు. సాధారణంగా ఈ సీజనులో ఈ ప్రాంతంలో 5నుండి 6రోజులు వడగాడ్పులు వీస్తాయి. రాజస్థాన్, గుజరాత్, హర్యానా, పంజాబ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, చత్తీస్‌గఢ్, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో, కర్ణాటక, తమిళనాడుల్లోని ఉత్తర ప్రాంతాల్లో సాధారణానికి మించి ఎక్కువ రోజులు వడగాడ్పులు వీచనున్నాయి. ఏప్రిల్‌లో భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణ గరిష్ట ఉష్ణోగ్రతల కన్నా అధికం ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం వుంది. దేశవ్యాప్తంగా చాలా చోట్ల కనీస ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా వుండనున్నాయి. వాయవ్య, ఈశాన్య ప్రాంతాల్లోని కొన్ని చోట్ల మాత్రం సాధారణంగా లేదా కొద్దిగా తక్కువగానే ఉష్ణోగ్రతలు నమోదు కావచ్చని ఐఎండి చీఫ్ మహాపాత్ర పేర్కొన్నారు.

కర్నూలు కొత్తబస్టాండు ఈద్గా వద్ద నమాజులో పాల్గొన్న ముస్లిములు

ఘనంగా రంజాన్ పండుగ 2

ఢిల్లీలో రూ.27.4 కోట్ల డ్రగ్స్ స్వాధీనం

న్యూఢిల్లీ : మాదకద్రవ్యాల నియంత్రణా విభాగం, ఢిల్లీ పోలీసులు కలిసి పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా సోమవారం ప్రకటించారు. ఈ రెండు విభాగాలకు చెందిన సంయుక్త బృందం రూ.27.4 కోట్ల విలువైన మత్తుపదార్థాలను పట్టుకుందని, ఇందుకు సంబంధించి ఐదుగురిని అరెస్టు చేసిందని తెలిపారు. మాదకద్రవ్యాల వ్యాపారంపై ప్రభుత్వ పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. మాదకద్రవ్యాలు, వాటి రవాణా, సరఫరా విషయంలో సంయమనం పాటించరాదన్న మోడీ ప్రభుత్వ వైఖరికి అనుగుణంగా ఢిల్లీ - ఎన్‌సిఆర్ పరిధిలో పెద్ద నార్కో నెట్‌వర్క్‌ను ఛేదించామని వివరించారని పేర్కొంటూ మంత్రి ఎక్స్‌లో పోస్టు పెట్టారు. మాదక ద్రవ్యాల ముఠాను పట్టుకున్న పోలీసులు, అధికారుల బృందం వారి నుండి ఎండిఎంఎ, మెథామెఫ్తమిన్, కొకైన్‌లు స్వాధీనం చేసుకున్నారని, వీటి విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.27.4కోట్లు వుంటుందని ఆ పోస్టు పేర్కొంది. ఈ సందర్భంగా ఎన్‌సిబి, ఢిల్లీ పోలీసు సిబ్బందిని హోం మంత్రి అభినందించారు.

జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ వద్దంటూ

ప్రత్యేక అసెంబ్లీ జరపాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తల ఏకాభిప్రాయం • బిజెపి తీరు దేశ సమైక్యతకు ముప్పు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన జనాభా ప్రాతిపదికన కాకుండా దామాషా పద్ధతిలో జరగాలని, దీనిపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశం జరిపి తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానించింది. అలా చేయకపోతే తెలుగు ప్రజల ఆత్మగౌరవం దెబ్బతింటుందనీ వక్తలు పేర్కొన్నారు. డీలిమిటేషన్‌పై జనచైతన్యవేదిక ఆధ్వర్యాన సోమవారం విజయవాడ బాలోత్సవంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజెపి

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు, చిత్రంలో వడ్డే శోభనాద్రీశ్వరరావు తదితరులు

ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతి దేశ ఆర్థిక, రాజకీయ భౌగోళిక రూపురేఖలు మార్చే ప్రమాదకర నిర్ణయమని తెలిపారు. బిజెపి ఆధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు చేస్తున్న ప్రయత్నమని అన్నారు. పార్లమెంటు సీట్ల పెంపుదలకు సిపిఎం వ్యతిరేకం కాదని, దీనికి ప్రాతిపదిక ఏమిటో చెప్పాలని స్పష్టం చేశారు. జనాభా సంఖ్య లెక్కన సీట్లు పెంచితే అసమతుల్యత వస్తుందని పేర్కొన్నారు. దేశ ఐక్యత దృష్ట్యా పెంపుదల సమ ప్రాతిపదికన ఉండాలని తెలిపారు. ఇప్పుడు అనుసరిస్తున్న పద్ధతుల్లో దక్షిణ భారతదేశంలో ఉన్న రాష్ట్రాలకు 40 సీట్ల వరకూ తగ్గే ప్రమాదం ఉందని తెలుస్తోందని, చెన్నైలో జరిగిన సమావేశంలోనూ ఇదే అభిప్రాయం వ్యక్తమైందని అయినా కేంద్రంలో ఉలుకుపలుకు లేదని అన్నారు. చెన్నై సమావేశానికి రాజకీయాలకు అతీతంగా అన్ని రాష్ట్రాల నుండి నాయకులు హాజరైతే మన రాష్ట్రం నుండి అధికార, ప్రతిపక్ష పార్టీలు మిగతా 5లో

మేధోమథనానికి రంగం సిద్ధం

మధురై నుండి ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి

సిపిఎం అఖిల భారత 24వ మహాసభకు రంగం సిద్ధమైంది. తమిళనాడులోని చారిత్రాత్మక నగరం మదురై ఈ ప్రతిష్టాత్మక సభకు వేదికైన విషయం తెలిసింది. బుధవారం నుండి ఆరో తేది వరకు మహాసభ జరగనుండగా, సోమవారం సాయంత్రానికే వివిధ రాష్ట్రాల నుండి ప్రతినిధుల రాక ప్రారంభమైంది. వివిధ రాష్ట్రాల నుండి ఎన్నికైన దాదాపుగా 800 మంది ప్రతినిధులు ఈ మేధోమథనంలో భాగస్వాములు కానున్నారు. మంగళవారం సాయంత్రానికి దాదాపుగా ప్రతినిధులు చేరుకోనున్నారు. వీరికి రైల్వేస్టేషన్లు, బస్టాండ్లలో వలంటీర్లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 'వీర వణక్కం' నినాదాలతో ఆ ప్రాంత మారుమోగుతోంది. మహాసభకు పార్టీ శ్రేణులతో పాటు సాధారణ ప్రజానీకం కూడా విస్తృత ఏర్పాట్లు చేయడంలో పూర్తిస్థాయిలో నిమగ్నమైనారు. తమిళనాడు రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది కార్యకర్తలు ఒకటి, రెండు వారాల ముందే మదురైకి చేరుకున్నారు. వారికి స్థానిక ప్రజానీకం పూర్తిస్థాయిలో సహకరిస్తోంది. రాష్ట్ర నాయకులు దిశా నిర్దేశం చేస్తున్నారు. దీంతో మహాసభ ప్రారంభానికి రెండు, మూడు రోజుల ముందే మదురై మహానగరం ఎర్రశోభను సంతరించుకుంది. స్థానిక రైల్వే స్టేషన్

రేపటి నుండి సిపిఎం 24వ మహాసభ

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మార్క్సు, ఎంగెల్స్, లెనిన్, స్టాలిన్ చిత్రాలతో కూడిన హోర్డింగు

నుంచి గాంధీ మ్యూజియం, జిల్లా కోర్టుల సముదాయం రోడ్, మహాసభల వేదికైన మదురై కన్వెన్షన్ సెంటర్ (తముక్కమ్ మైదానం) తదితర ప్రాంతాలన్నీ అరుణవర్ణాన్ని పులుముకున్నాయి. ప్రధాన కూడళ్లతో పాటు, నగరంలోని మారుమూల ప్రాంతాల్లోనూ ఎర్రజెండా రెపరెపలు, తోరణాల పరవళ్లు కనిపిస్తున్నాయి. మహాసభ లక్ష్యాలను, దేశ ప్రస్తుత రాజకీయ స్థితిగతులను వివరిస్తూ రాసిన రాతలు, వేసిన కార్టూన్లతో నగరంలోని గోడలు కొత్త కళ సంతరించుకున్నాయి. సాధారణ ప్రజానీకం కూడా వీటిని పోటీపడి చదువుతూ, సుదీర్ఘంగా చర్చించడం, రాష్ట్ర పరిస్థితులకు అన్వయించుకుని మాట్లాడటం కనిపించింది. ఇక మహాసభకు వేదికైన తముక్కం గ్రౌండ్ మదురై కన్వెన్షన్ సెంటర్‌కు కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్‌గా నామకరణం చేశారు. మానవ సమాజానికి కమ్యూనిజమే సరైన మార్గమని చెప్పిన యోధులు మార్క్సు, లెనిన్, స్టాలిన్, ఎంగెల్స్ చిత్రాలతో కూడిన హోర్డింగు ప్రధాన ద్వారం వద్ద ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ మైదానంలో సిపిఎం అఖిల భారత నాయకులతోపాటు, తమిళనాడు నేతల, వివిధ పోరాట యోధుల నిలువెత్తు చిత్రపటాలను ఏర్పాటు చేశారు. తమిళనాడులో వివిధ చారిత్రాత్మక పోరాటాలను గుర్తుకు తెచ్చేలా గోడలపై బొమ్మలను చిత్రీకరించారు. ఇక్కడే ప్రతినిధుల సభ ఒకవైపు జరుగుతుండగా, మరోవైపు మహాసభ జరిగే అన్ని రోజులు వివిధ అంశాలపై సెమినార్లు, చర్చాగోష్టిలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

సోమవారం సాయంత్రం సీతారాం ఏచూరి నగర్‌లో రెడ్ షర్ట్స్ వలంటీర్లు నిర్వహించిన కవాతు (రిహార్సల్స్) ఆకట్టుకుంది. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు హన్నన్ మొల్లా, తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి ఎస్.షణ్ముగమ్, కేంద్ర కమిటీ సభ్యులు కె.బాలకృష్ణన్, విజ్జూ కృష్ణన్ తదితరులు మహాసభ ఏర్పాట్లను పరిశీలించారు.

ఇది మూడవ మహాసభ

మదురై నగరం సిపిఎం అఖిల భారత మహాసభకు ఆతిథ్యం ఇవ్వడం ఇదే మిగతా 5లో

ఆఫ్‌షోర్ మైనింగ్ టెండర్లు రద్దు చేయండి

ప్రధాని మోడీకి రాహుల్ గాంధీ లేఖ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవుల్లో ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతి ఇచ్చే టెండర్లను రద్దు చేయాలని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఆయన లేఖ రాశారు. ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతి ఇవ్వడం వల్ల సముద్ర జీవాల మనుగడకు ప్రమాదంగా మారుతుందన్నారు. ప్రైవేటు కంపెనీలకు ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతి ఇవ్వడం ఆందోళనకరంగా ఉందన్నారు. కేరళ, గుజరాత్ రాష్ట్రాలతోపాటు అండమాన్ నికోబార్ దీవిలో మైనింగ్‌కు అనుమతి ఇస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాహుల్ గాంధీ తన లేఖలో పేర్కొన్నారు. ఆఫ్‌షోర్ మైనింగ్ కోసం టెండర్లు నిర్వహించిన ప్రక్రియను తీర ప్రాంత ప్రజలు వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ ప్రభావాన్ని అంచనా వేయకుండానే అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. తమ జీవనోపాధి, జీవితాలపై తీవ్ర ప్రభావం పడుతుందని లక్షల సంఖ్యలో జాలర్ల కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపారు. స్థానికుల అభిప్రాయాలు తీసుకోకుండా, పర్యావరణ పరిస్థితుల్ని పరిగణనలోకి తీసుకోకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతినివ్వడాన్ని ఖండిస్తున్నట్లు రాహుల్ తెలిపారు. ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆఫ్‌షోర్ ఏరియాస్ మినరల్ సవరణ చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఆఫ్‌షోర్ మైనింగ్‌తో మెరైన్ లైఫ్‌కు ప్రమాదం ఏర్పడుతుందని, కోరల్ రీఫ్స్ డ్యామేజ్ జరుగుతుందని, మత్స్య సంపద కూడా తగ్గిపోతుందని ఆయన పేర్కొన్నారు. 13 ప్రదేశాల్లో ఆఫ్‌షోర్ మైనింగ్ కోసం ఖనిజ మంత్రిత్వశాఖ టెండర్లు ఆహ్వానించింది. ఆ సమయంలో తీవ్ర నిరసనలు జరిగినట్లు రాహుల్ లేఖలో తెలిపారు. కొల్లాంలో మెరైన్ మానిటరింగ్ ల్యాబ్ ఏర్పాటు చేయడం వల్ల ఫిష్ బ్రీడింగ్ సమస్య ఏర్పడనున్నట్లు చెప్పారు. కేరళలో 11 లక్షల మంది చేపల వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్నట్లు తెలిపారు.

బాలికపై లైంగిక దాడి

• ఆలస్యంగా వెలుగులోకి • నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి- మధురవాడ (విశాఖపట్నం)

ఆరేళ్ల బాలికపై వ్యాయామ ఉపాధ్యాయుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన విశాఖ నగరంలోని పిఎం.పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. సిఐ జి.బాలకృష్ణ ఆ వివరాలను సోమవారం మీడియాకు వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం... జివిఎంసి ఏడో వార్డు పరిధి కళా నగర్‌లోని శ్రీ కృష్ణ గ్రామర్ స్కూల్లో శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం పిల్లలువలస ప్రాంతానికి చెందిన బుడుమూరి రామచంద్రరావు తొమ్మిది నెలలుగా వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాడు. పాఠశాలకు సమీపంలో ఉన్న ఆరేళ్ల బాలిక అదే పాఠశాలలో చదువుతోంది. శుక్రవారం రామచంద్రరావు ఆ బాలికను బాత్‌రూమ్‌లోకి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక ఇంటికి వెళ్లి శరీరమంతా నొప్పిగా ఉందని, వ్యాయామ ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తించాడని తల్లితో చెప్పింది. దీంతో, సోమవారం బాలిక తల్లిదండ్రులు, స్థానికులు స్కూలుకు వెళ్లి రామచంద్రరావుకు దేహశుద్ధి చేశారు. అతనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి దిశా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం కెజిహెచ్‌కు తీసుకెళ్లారు.

ప్రభుత్వ ఉద్యోగులకు నేడు ఐచ్ఛిక సెలవు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వ ఉద్యోగులకు మంగళవారం ఆప్షనల్ హాలిడే (ఐచ్ఛిక సెలవు)గా ప్రకటించింది. ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) తర్వాత రోజు కావడంతో ఐచ్ఛిక సెలవుగా ప్రకటిస్తూ సాధారణ పరిపాలనాశాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఎపి అదనపు సాధారణ గెజిట్‌లో 31.03.2025న ప్రచురించబడుతుందని ఉత్తర్వుల్లో పేర్కొంది.

నామకరణానికి వెళ్తూ... నలుగురు దుర్మరణం

• మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - అవనిగడ్డ

కృష్ణా జిల్లా అవనిగడ్డ మండలం పులిగడ్డ వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం పాలయ్యారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గుంటూరు జిల్లా తెనాలి చెంచుపేటకు చెందిన గిడుగు రవి మోహన్‌బాబు (55), తన ఎనిమిది నెలల మనవడికి కృష్ణాజిల్లా మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో నామకరణం చేసేందుకు సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి కారులో బయలుదేరారు. పులిగడ్డ టోల్‌గేట్ సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న లారీ వేగంగా కారును ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న రవి మోహన్ బాబు ఆయన భార్య అరుణ (50), మనవడు షణ్ముఖ (8 నెలలు) సంఘటనా స్థలంలోనే మరణించారు. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మనవరాలు పల్లవి (5) మరణించారు. తీవ్రంగా గాయపడిన మోహన్‌బాబు కుమారుడు సందీప్, కోడలు పల్లవి మచిలీపట్నం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

రబీ సాగుకు నీటి ఎద్దడి

• శివారు భూములకు అందని నీరు
• వరి పంట చేతికొచ్చే సమయంలో రైతులకు కష్టాలు

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ తాండవపల్లిలో నీరు లేక ఎండిపోతున్న వరి చేను

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

గోదావరి డెల్టా పరిధిలో రబీ సాగుకు కాలువల శివారు భూములకు నీరందని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం వరి చేలు పొట్ట దశలో ఉన్నాయి. ఈ సమయంలో నీరు అందకపోతే పంట నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఏటా రబీలో వరి సాగుకు సీలేరు జలాలే ఆధారం. ప్రస్తుతం ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 2.96 టిఎంసిల నీటి నిల్వలు ఉన్నాయి. ఎగువ సీలేరు నుంచి ప్రతి రోజూ 6,313 క్యూసెక్కుల నీరు సరఫరా జరుగుతోంది. నదీ ప్రవాహ మార్గం మధ్యలో కలిసే జలవనరులు మరో 4,300 క్యూసెక్కులు అదనంగా కలుస్తున్నాయి. దీంతో, ఎగువ నుంచి 10,700 క్యూసెక్కుల నీరు ధవళేశ్వరం బ్యారేజీకి చేరుతోంది. ఈ మేరకే తూర్పు డెల్టాకు 3,200 క్యూసెక్కులు, సెంట్రల్ డెల్టాకు రెండు వేల క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 5,500 క్యూసెక్కుల సాగు నీటికి విడుదల చేస్తున్నారు. తూర్పు, మధ్య డెల్టాలకు పూర్తి స్థాయిలో సాగునీరు అందాలంటే రోజుకు నాలుగు వేల క్యూసెక్కులు అవసరం. ప్రస్తుతం ఆ మేరకు నీటి విడుదల లేదు. సీలేరు జలాలతో అధికారులు ప్రస్తుతం నెట్టుకొస్తున్నారు. సీలేరు నుంచి మార్చి 20 వరకే నీటిని విడుదల చేస్తామని అధికారులు తొలుత ప్రకటించారు. రైతుల విజ్ఞప్తి మేరకు 31వ తేదీ వరకూ ఇవ్వడానికి అంగీకరించారు. వచ్చే నెల 15 వరకూ నీరు అవసరమని, అంతవరకూ సీలేరు నీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం మరో పది రోజులు ఉంటే ఏప్రిల్ పదో వరకూ నీటి విడుదలకు అధికారులు అంగీకరించారు. పంట తుది దశలో ఉందని, ప్రభుత్వం స్పందించకోతే సాగు నీటి ఇబ్బందులు తప్పవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రబీలో ఉమ్మడి గోదావరి జిల్లాల్లో పంట చేతికి రావాలంటే 95 నుంచి 97 టిఎంసిల మిగతా 5లో

వక్ఫ్‌చట్ట సవరణతో ఆస్తులు కాజేసే కుట్ర

- బిల్లును వ్యతిరేకిస్తూ నల్లరిబ్బన్లతో ముస్లిముల నిరసన

ప్రజాశక్తి - యంత్రాంగం

వక్ఫ్ సవరణల పేరుతో ముస్లిముల ఆస్తులను కాజేసేందుకు కేంద్ర ప్రభుత్వం తెరలేపిందని పలువురు ముస్లిము విమర్శించారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా వక్ఫ్‌బోర్డు ఆస్తులను తమ అధీనంలోకి తీసుకునేందుకు కేంద్రం ఉద్దేశపూర్వకంగా పార్లమెంట్‌లో బిల్లును ప్రతిపాదించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వం వంతపాడటం దురదృష్టకరమన్నారు వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని పలువురు హెచ్చరించారు. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రంజాన్ పండుగ రోజు చేతికి నల్ల రిబ్బన్లు కట్టుకుని ప్రార్థనల్లో పాల్గొన్నారు. శాంతియుత నిరసనలు తెలిపారు.

కర్నూలు నగరంతో పాటు కర్నూలు జిల్లాలోని గోనేగండ్ల, నంద్యాల జిల్లా కేంద్రం, ఆళ్లగడ్డ, చాగలమర్రి, ఆత్మకూరు, కొత్తపల్లి, డోన్, బేతంచర్ల, పాములపాడులోనూ నల్ల రిబ్బన్లు కట్టుకుని ప్రార్థనల్లో పాల్గొన్నారు. నంద్యాల జిల్లా వెలుగోడు పట్టణంలో మదీనాసెంటర్‌లో ముస్లిము సంఘాల ఆధ్వర్యంలో నల్లరిబ్బన్లను చేతికి కట్టుకుని నిరసన ప్రదర్శన చేశారు. ఆవాజ్, టిడిపి, వైసిపి, ఎస్‌డిపిఐ నాయకులు పాల్గొన్నారు. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్‌లో ముస్లిములు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో వక్ఫ్‌బోర్డ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. జగ్గయ్యపేట వెళ్లే రోడ్‌పై కూర్చుని ముస్లిములు చేపట్టిన నిరసన కార్యక్రమానికి సిపిఎం మద్దతు తెలిపింది. ప్రకాశం జిల్లా కురిచేడులో జుమ్మా మసీదు నుంచి ఈద్గా వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఏలూరులో తంగెళ్లమూడి వంతెన వద్ద ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి జాతీయ జెండాలతో ఆందోళన చేపట్టారు. నమాజ్ అనంతరం మసీదుల నుండి ర్యాలీగా బయలుదేరి వంతెన వద్దకు చేరుకున్నారు. భీమడోలు, నూజివీడులో నిరసన తెలిపారు.

నంద్యాల జిల్లా వెలుగోడులో నల్లరిబ్బన్లు ధరించి నిరసన ప్రదర్శన చేస్తున్న ముస్లిములు

ఘనంగా రంజాన్ పండుగ

రాష్ట్రవ్యాప్తంగా రంజాన్ పండుగ ఘనంగా జరిగాయి. కర్నూలు కొత్త బస్టాండు ఈద్గా వద్ద ముస్లిములు ప్రార్థనలు చేశారు. నగరంలోని సుందరయ్య సర్కిల్ నుంచి రాజ్‌విహార్ సర్కిల్ వరకూ వేలాది మంది ముస్లిములు రహదారిపై ప్రార్థనలు చేశారు. ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి టిజి.భరత్, కర్నూలు కలెక్టర్ రంజిత్‌బాష, ఎంపి బస్తిపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌లోని వివిధ మసీదులు, ఈద్గాల వద్ద జరిగిన ప్రార్థనల సందర్భంగా మైనారిటీ సోదరీ, సోదరులకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు, సిపిఎం నేతలు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మజ్జిగ పంపిణీ చేశారు. మతసామరస్యం వర్ధిల్లాలి, హిందూ, ముస్లిం, క్రైస్తవ... భాయి.. భాయి.., వక్ఫ్ చట్ట సవరణ రద్దు చేయాలంటూ మైనారిటీలతో కలిసి నినదించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ.. అన్ని పండుగల్లో మతసామరస్యం, ప్రజా సంస్కృతి వెల్లివిరియటం మన సంప్రదాయం అని అన్నారు.

కిడ్నాప్ కథ సుఖాంతం

- ఇంటికి చేరుకున్న కుటుంబ సభ్యులు
- పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

సినీ ఫక్కీలో జరిగిన కిడ్నాప్ కథ సుఖాంతమైంది. డబ్బుల కోసం చిన్ననాటి స్నేహితుడే ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కిడ్నాపర్ల చెర నుంచి తప్పించుకునేందు కారులో నుంచి దూకి గాయాలపాలైన రాజేష్‌కు మెరుగైన చికిత్స కోసం ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చిత్తూరు - బెంగళూరు మధ్య టోల్‌గేట్ వద్ద రాజేష్ తల్లి విజయలక్ష్మి కిడ్నాపర్ల చెర నుంచి తప్పించుకుని ఆటోలో క్షేమంగా ఆదివారం ఇంటికి చేరారు. కిడ్నాప్ విషయం పోలీసులకు తెలిసిపోయిందన్న సమాచారంతో కిడ్నాపర్లు రాజేష్ భార్య సుమతి, పిల్లలు జస్విత, యశ్వితలను బెంగళూరులోని ఆమె పుట్టింట్లో వదిలి వెళ్లిపోయారు. బెంగళూరు వెళ్లిన పోలీసులు... సిసి ఫుటేజీల ఆధారంగా ఈ ఘటనలో భాగస్వాములైన ఐదుగురిని గుర్తించారు. వారిలో రాజేష్ చిన్ననాటి స్నేహితుడు భార్గవ్, అతని స్నేహితుడు అరుణ్‌కుమార్‌లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మిగతా వారు పరారీలో ఉన్నట్లు సమాచారం.

ప్రశంసాపత్రం అందుకుంటున్న దీపిక

తాతినేని దీపికకు 'లా' డిగ్రీలో గోల్డ్‌మెడల్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కృష్ణాజిల్లా మండల కేంద్రమైన మొవ్వకు తాతినేని దీపిక మూడేళ్ల లా డిగ్రీ ఎల్‌ఎల్‌బిలో గోల్డ్‌మెడల్ సాధించారు. విజయవాడ కానూరులోని వెలగపూడి దుర్గాంబ సిద్ధార్థ లా కాలేజీలో కృష్ణాయూనివర్సిటీ తరపున ఆమె 2021లో ఆమె మూడేళ్ల డిగ్రీలో చేరారు. ఫైనలియర్ 2023-2024 సంవత్సరానికి నిర్వహించిన పరీక్షల్లో ఆమె 2333 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. సిద్ధార్థ న్యాయకళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవం, కళాశాల 39వ వార్షికోత్సవం ఆదివారం కళాశాల ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయసూర్య గోల్డ్‌మెడల్‌తోఓపాటుగా ప్రశంసాపత్రాన్ని తాతినేని దీపికకు అందజేసి అభినందించారు. తాతినేని లీలాకృష్ణ, శిరీషల దంపతుల కుమార్తె తాతినేని దీపిక. దీపిక లా డిగ్రీలో విశేష ప్రతిభ చూపటం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

పేదల సాధికారతే లక్ష్యంగా పి4

- టిడిపి నేతలు అశోక్‌బాబు, విజయ్‌కుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పేదల సాధికారతే లక్ష్యంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్ట్‌నర్ (పి4) విధానాన్ని రూపొందించినట్లు టిడిపి మాజీ ఎమ్మెల్సీ పి అశోక్ బాబు, బయోడైవర్సిటీ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ తెలిపారు. టిడిపి కార్యాలయంలో సోమవారం ఇరువురు కలిసి మీడియాతో మాట్లాడారు. పేదలను పేదరికం నుంచి బయట పడేందుకు వారి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిత్యం కృషి చేస్తున్నారని చెప్పారు. దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న కుటుంబాలను గుర్తించి వారిని ఆదుకునేందుకు తీసుకొచ్చిన విధానం పి4 అని తెలిపారు. సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా గ్రామాల్లో బడులు, రోడ్లు, ఇళ్ల నిర్మాణం వంటి సహాయక కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. 25 లక్షలకు పైగా ఉన్న పేద కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకొస్తే ప్రభుత్వంపై భారం తగ్గుతుందని తెలిపారు. ఈ విధానంపై వైసిపి నేతల విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. వారిలా ఇష్టానుసారంగా దోచుకొని విదేశాల్లో దాచుకోలేదని విమర్శించారు. సూపర్ సిక్స్, పి4కు ముడిపెడుతూ అర్థం పర్థం లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు.

రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు

- వైసిపి అధినేత వైఎస్ జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, చట్టబద్ధ పాలన లేదని వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. శ్రీసత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో బిసి కార్యకర్త కురుబ లింగమయ్య హత్యను ఆయన ఖండించారు. అధికార పార్టీ అన్యాయాలను ఎదిరించినందుకు టిడిపి నాయకులు దారుణంగా హత్య చేశారని ఆరోపించారు. వైసిపి నాయకులు, కార్యకర్తల మీద దాడులు పరిపాటిగా మారాయని తెలిపారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులు.. అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కయ్యారని, రాష్ట్రంలో ఎవరి భద్రతకూ భరోసా లేదని తేలిపోయిందన్నారు. వైసిపికి చెందిన ఎంపిటిసి సభ్యులు ఎంపిపి ఎన్నికను బహిష్కరించినా పోలీసులు అధికార పార్టీకి వంతపాడుతూ వైసిపి నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారని తెలిపారు. బడుగు, బలహీనవర్గాల వారిని రాజకీయ కక్షలకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఘటనకు బాధ్యులైన వారిని చట్టం ముందు నిలబెడతామని హెచ్చరించారు. లింగమయ్య కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ బలోపేతానికి కార్యాచరణ

- సిఎం చంద్రబాబుతో కేంద్ర ఉక్కుమంత్రిత్వశాఖ చర్చలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ బలోపేతం గురించి కేంద్ర ఉక్కుశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ నేతృత్వంలోని ఉక్కు మంత్రిత్వశాఖ ఉన్నతాధికారులు సిఎం చంద్రబాబునాయుడుతో సోమవారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం ప్యాకేజీ ప్రకటించిన అనంతర పరిణామాలపైన, తీసుకోవాల్సిన చర్యల గురించి సిఎంతో చర్చించారు. మరో వైపు స్టీల్‌ప్లాంట్ పురోగతినిక్రమం తప్పకుండా సమీక్షించడం, ప్రస్తుతం పనిచేస్తున్న 2 బ్లాస్ట్ ఫర్నేసులతో పాటు 3వ ఫర్నేసును కూడా తిరిగి ప్రారంభించడం వంటి అంశాలను ప్రతినిధి బృందంతో సిఎం చర్చించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ వైజాగ్ స్టీల్‌ప్లాంట్ (ఆర్‌ఐఎన్‌ఎల్)తో రాష్ట్రానికి భావోద్వేగ అనుబంధం ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ రక్షించుకోవాల్సిన అవసరంఉందన్నారు. తన అభ్యర్థనను పరిగణలోకి తీసుకుని ఆర్థిక సహాయం ప్రకటించిన ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కలిసి పనిచేయాలని, ఉక్కు కర్మాగారానికి తిరిగి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. ఇందుకు అవసరమైన సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తూనే ఉంటుందని హామీనిచ్చారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ నిర్వహణా వ్యయంతగ్గించుకోవడంతో పాటు సమర్థత, సామర్థ్యం పెంచుకోకపోతే ఆశించిన ఫలితాలు రావని అధికారులతో ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు అన్నారు. ఈ భేటీలో కేంద్ర ఉక్కు మంత్రిత్వశాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్,జాయింట్ సెక్రటరీ అభిజిత్ నరేంద్ర, ఎన్‌ఎండి సిఎండి అమితవ ముఖర్జీ, ఆర్‌ఐఎన్‌ఎల్ ఇన్‌చార్జిసిఎండి అజిత్‌కుమార్‌సక్సేనా, మెకాన్ సిఎండి ఎస్‌కె వర్మ,ఎంఎస్‌టిసి లిమిటెడ్ సిఎండి మనోభేంద్ర ఘోషాల్ పాల్గొన్నారు.

ఇంటి నుంచి పనిచేస్తాం

- సర్వేలో 41.95 లక్షల మంది దరఖాస్తు
- 21.36 లక్షలకుపైగా డిగ్రీ, ఆపైన చదివిన వారే

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రప్రభుత్వం సర్వే చేస్తున్న వర్క్‌ఫ్రంహోం(ఇంటి నుంచే పనిచేయడం) కార్యక్రమానికి లక్షల మంది నుంచి దరఖాస్తులు వచ్చాయి. ఇంటి నుంచే పనిచేసే విధంగా ఉపాధి కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా నెలరోజుల నుంచి వర్క్‌ఫ్రంహోం సర్వే చేయిస్తోంది. ఈ సర్వేలో 41,95,387 మంది తాము ఇంటి నుంచి పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నామని తమ పేర్లను నమోదు చేసుకున్నారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి చివరి వారం నుంచి ఈ సర్వే చేయిస్తోంది. 18 నుంచి 50 ఏళ్ల వయస్సు మధ్య గల ఉన్న వారి నుంచి సిబ్బందిచేత అభిప్రాయాలను స్వీకరించడంతో పాటు దరఖాస్తులు కూడా పూర్తిచేయిస్తోంది. విద్యార్హత ఏమిటీ? ప్రస్తుతం పనిచేస్తున్నారా? లేదా?, పనిచేస్తే ఇంటి నుంచి చేస్తున్నారా?, ఇంటి నుంచి పనిచేసేందుకు ఆసక్తి ఉందా?, అందుకు ఇంటర్‌నెట్ కనెక్షన్ ఉందా?,ఇంటిలో సరైన స్థలం ఉందా? వంటి అంశాలపై అభిప్రాయాలను సచివాలయ సిబ్బంది సేకరిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,22,66,727 హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో ఉన్న 2,69,15,087 మందిని ఈ సర్వేలో భాగస్వామ్యులను చేస్తోంది. వీరిలో ఇప్పటి వరకు 1,65,66,434 మందిని సర్వే చేయగా 41,95,387 మంది తాము ఇంటి నుంచి పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నామని దరఖాస్తు చేసుకున్నారు. మరో 3,47,958 మంది ఇప్పటికే ఇంటి నుంచి పనిచేస్తున్నామని సమాధానం చెప్పారు. అయితే పనికి దరఖాస్తు చేసుకున్న వారిలో ఎక్కువగా డిగ్రీ, ఆపైనే ఉన్నవారు ఉండటం గమనార్హం. ఇంజనీరింగ్ చదివిన వారు 4,73,372 మంది ఉన్నారు. డిగ్రీలో కామర్స్ చదివిన వారు 1,82,0089 మంది,ఆర్ట్స్ చదివాన వారు 1,62,573 మంది,

ఇతర కోర్సులు చేసిన వారు 7,56,379 మంది ఉన్నారు. పిజి చదివిన వారు 2,67,625 మంది ఉండగా, పిహెచ్‌డి చేసిన వారు 5,586 మంది, లా చదివిన వారు 4583 మంది, ఇతరులు 1,36,854 మంది ఉన్నారు.డిప్లొమో, ఇతర అర్హత కలిగిన వారు 2,13,426 మంది ఉన్నారు. వీరు కాకుండా 18,45,068 మంది ఇంటర్, టెన్త్ చదివాన వారు ఉన్నారు.

పని కల్పన ఎలా?

సర్వేలో ఇప్పటి వరకు 41,95,382 మంది ఇంటి నుంచి పనిచేస్తామని ఆసక్తి చూపారు. అయితే ప్రభుత్వం వీరికి పని ఎలా కల్పిస్తుందో వేచిచూడాల్సి ఉంది. మొత్తం 2,69,15,087 మందిలో 1,65,66,434 మంది నుంచే అభిప్రాయాలు తీసుకున్నారు. ఇంకా 1,03,48,653 మందికి సర్వే చేయాల్సి ఉంది. 52,876 మందికి మాత్రమే ఇంటి నుంచి పనిచేసే అవకాశం ప్రస్తుతం ఉన్నట్లు రాష్ట్రప్రభుత్వం తేల్చింది. సర్వే పూర్తయ్యేనాటికి దరఖాస్తుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. సర్వే పూర్తయితే అదనంగా మరో 10 నుంచి 15 లక్షల మంది దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అంటే మొత్తంగా 50 నుంచి 55 లక్షల మంది ఇంటి నుంచి పనిచేసేందుకు ఆసక్తిగా ఎదురుచూసే అవకాశం ఉంది. ఇంత పెద్దమొత్తంలో వచ్చిన దరఖాస్తు దారులకు ఉపాధి ఎలా చూపిస్తారనేది ప్రభుత్వానికి పెద్ద ప్రశ్నగా మారే అవకాశం ఉంది.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం నేతలు

స్మార్ట్ మీటర్లను తిప్పికొట్టాలి

- అవినీతి సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలి
- లేనిపక్షంలో మరో విద్యుత్ ఉద్యమానికి నాంది :సిపిఎం

ప్రజాశక్తి - భీమవరం

ప్రజలపై భారాలు వేసేలా స్మార్ట్ మీటర్లను బిగించేందుకు ప్రభుత్వం సిద్ధమైందని, ఈ నేపథ్యంలో ప్రజలంతా స్మార్ట్ మీటర్ల బిగింపును తిప్పికొట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం కోరారు. 'స్మార్ట్ మీటర్ మా ఇంటికి వద్దు' అనే పోస్టర్‌ను పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మెంటేవారితోటలోని సిపిఎం జిల్లా కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్, జిల్లా కమిటీ సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి.బలరాం మాట్లాడుతూ... గత వైసిపి ప్రభుత్వం అదానితో చేసుకున్న సెకీ విద్యుత్ ఒప్పందం వల్ల ప్రజలపై విపరీతమైన భారం పడుతోందని ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి వ్యతిరేకించిందని గుర్తు చేశారు. స్మార్ట్‌మీటర్లు పగలగొట్టండి అని పిలుపునిచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక మాట మార్చి అవే స్మార్ట్ మీటర్లను ప్రతి ఇంటికీ బిగించడానికి రంగం సిద్ధం చేయడం దుర్మార్గమన్నారు. ప్రశ్నించడానికే రాజకీయాల్లోకి వచ్చానని అప్పట్లో చెప్పిన పవన్ కల్యాణ్ నేడు నోరు మెదపకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అవినీతికర సెకి ఒప్పందాన్ని రద్దు చేయాలని, స్మార్ట్‌మీటర్ల విధానం తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరో విద్యుత్ ఉద్యమానికి నాంది పలుకుతామని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ మాట్లాడుతూ.. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, ప్రజలపై భారాలు వేయబోమని చెప్పిన టిడిపి కూటమి నాయకులు అధికారం చేపట్టిన తర్వాత ప్రజలపై భారాలను రెట్టింపు చేశారని విమర్శించారు. వీటిని ఉపసంహరించుకోకపోతే పర్యవసనాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో నేతలు బి.వాసుదేవరావు, జక్కంశెట్టి సత్యనారాయణ, మామిడిశెట్టి రామాంజనేయులు, మల్లిపూడి ఆంజనేయులు, కార్యకర్తలు కె.రత్నకుమారి, ఎం.లత పాల్గొన్నారు.

కొత్త ఏడాది ఎలా!

- ఆదాయం స్వల్పం.. వ్యయం ఘనం
- ఇప్పటికే రూ.లక్ష కోట్లు దాటేసిన రుణాలు
- నేటి నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

పెరిగిపోతున్న ఖర్చులు... చాలని ఆదాయం... అప్పులపైనే ఆధారపడాల్సిన పరిస్థితి... ఇదీ ముగిసిన ఆర్థిక సంవత్సరం. ఇదే మంగళవారం నుంచి ప్రారంభం కానున్న 2025-26 ఆర్థిక పరిస్థితిపైనా పడనుంది. భారీగా పథకాలకు నిధులు కావాల్సిన పరిస్థితి నెలకొన్నా, అందుకు తగిన ఆదాయాన్ని సమకూర్చుకోలేక, ఖర్చులను నియంత్రించుకోలేక ఖజానా కుంగిపోతోంది. అందుకే వేస్ అండ్ మీన్స్, ఓవర్‌డ్రాఫ్టులతోనే కాలం నెట్టుకురావాల్సి వచ్చిందని అధికారులు అంటున్నారు.

ఖజానాపై పాత బకాయిల భారం

మొత్తం నిధులన్నీ సంక్షేమ పథకాలకే కేటాయించాల్సిన పరిస్థితిలో అనేక రంగాలకు బకాయిలు పెరిగిపోయాయి. రూ.వేల కోట్లు కాంటాక్టర్లకు, ఉద్యోగులకు, ప్రోత్సాహకాలకు బకాయిలు ఉండిపోయాయి. ఇవి మొత్తం 80 వేల కోట్లకుపైగానే ఉంటాయన్నది ఒక అంచనా. ఇప్పుడు ఈ భారమంతా నేటి నుంచి ప్రారంభంకానున్న ఆర్థిక సంవత్సరంపైనే పడుతుందని ఆర్థికశాఖ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కాంట్రాక్టర్లకు రెండు వేల కోట్లు చెల్లించాలని నిర్ణయించినప్పటికీ అది మొత్తం బకాయిల్లో అతి తక్కువగానే ఉంటుందని అంటున్నారు. ఇదే సమయంలో అనేక ఇతర బిల్లులను చెల్లించకుండా ఆయా శాఖలకు తిరిగి పంపించేశారు.

కేంద్రంతోనే సమస్యలు

రాష్టనికి వాస్తవంగా రావాల్సిన నిధులు కేంద్రం నుంచి రాకపోవడం వల్ల ఇబ్బందులు పెరుగుతున్నాయి. గ్రాంట్ల రూపంలో రావాల్సిన నిధులు సగమే రావడం వల్ల రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు తగ్గిపోతున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది రూ.33 వేల కోట్లు రావాల్సి ఉండగా, రూ.15 వేల కోట్ల వరకు మాత్రమే వచ్చినట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో కొత్త ఆర్థిక సంవత్సరంలో ఎంతవరకు కేంద్రం నిధులు ఇస్తుందో చూడాలి.

కర్నూలులో పిడకల సంబరం

- 30 మందికి గాయాలు - పోలీసుల బందోబస్తు

ప్రజాశక్తి-ఆస్పరి (కర్నూలు)

కర్నూలు జిల్లా పత్తికొండ మండలం కైరుప్పల గ్రామంలో పిడకల (పెద్ద నుగ్గులాట) సమరం అట్టహాసంగా జరిగింది. వీరభద్రస్వామి, కాళికా దేవిల ప్రేమ వివాహానికి దారి తీసిన పిడకల సమరానికి సై అంటూ ప్రేమతో పిడకలు తీసుకొని కొట్టుకుంటారు. ప్రతి ఏడాది ఉగాది పండుగ మరుసటి రోజున ఈ సమరం జరగుతుంది. మన రాష్ట్రంతోపాటు మహారాష్ట్ర, తెలంగాణ, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల నుండి వేలాది మంది యాత్రికులు పిడకల సమరాన్ని వీక్షించారు. వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ పిడకల సంబరం జరిగింది. ఈ ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం 5:30 గంటలకు కారుమంచి గ్రామం నుంచి రెడ్డి వంశస్థులు నందకిషోర్ రెడ్డి ఖడ్గం చేత పట్టి గుర్రంపై మంది మార్భలంతో కైరుప్పల గ్రామంలోని వీరభద్ర స్వామి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తిరిగి కారుమంచికి వెళ్లారు. అనంతరం గ్రామంలోని వారు రెండు గ్రూపులుగా విడిపోయి ఒకరిపై ఒకరు నుగ్గులతో దాడి చేసుకున్నారు. తర్వాత అంతా కలిసిపోవడం గ్రామ ఆనవాయితీ. కాళికాదేవికి యాదవులు, ఎస్‌సిలు మద్దతు తెలపగా ఇతర సామాజిక తరగతుల వారు వీరభద్రస్వామికి మద్దతు తెలుపుతారు. పిడకల సమరం కోసం నెల రోజుల ముందు నుంచే పుప్పాల దొడ్డి, అల్లరిదిన్నె, కారుమంచి, చెన్నంపల్లి, వెంగళాయి దొడ్డి, కైరుప్పల గ్రామాలలోని వారు పిడకలు తయారు చేసి ఆట ఆడే రోజుకు సిద్ధం చేశారు. ఈ పిడకల సంబరంలో యువకులు, వృద్ధులు పాల్గొంటారు. ఈ సమరంలో 30 మందికి గాయాలయ్యాయి. పిడకల సంబరం జరగడానికి కాళికాదేవి, వీరభద్ర స్వామిల ప్రేమ వివాహమే కారణమని గ్రామస్తులు చెబుతున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ డిఎస్‌పి వెంకట రామయ్య ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

పిడకల సమరంలో పాల్గొన్న రెండు గ్రూపులు

దేశ ఎకానమీలో విశాఖ కీలకపాత్ర

- మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ/అచ్యుతాపురం విలేకరులు

భారతదేశం మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో విశాఖ రీజియన్ కీలకపాత్ర వహించబోతోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. విశాఖ బీచ్ రోడ్డులో తాజ్ వరుణ్ గ్రూప్ ఆధ్వర్యాన వరుణ్ బే శాండ్స్ పేరిట నిర్మించ తలపెట్టిన అత్యాధునిక హోటల్, ఆఫీస్ టవర్‌కు తన తల్లి భువనేశ్వరితో కలిసి లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే పరిశ్రమదారుల్లో విశ్వాసాన్ని పెంపొందించి, రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టగలిగామన్నారు. వ్యాపార అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించి, రాష్ట్రానికి పెద్దఎత్తున కంపెనీలను రప్పించగలిగామని చెప్పారు. ప్రపంచస్థాయి పెట్టుబడులకు గమ్యస్థానంగా విశాఖను అభివృద్ధి చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. గత ప్రభుత్వ తిరోగమన విధానాలు ఆర్థిక స్తబ్దతకు దారితీశాయన్నారు. వరుణ్ గ్రూప్ నిర్మిస్తున్న ఐకానిక్ టవర్ కేవలం విశాఖకే ఐకానిక్ కాదని, యావత్ భారతదేశానికి ఐకానిక్‌గా నిలువనుందని చెప్పారు. విశాఖను ఐటి హబ్‌గా అభివృద్ధిచేసి రాబోయే అయిదేళ్లలో యువతకు ఐదు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.

పర్యాటకాభివృద్ధిపై దృష్టిపెట్టామని తెలిపారు. గడిచిన పది నెలల్లోనే ఆర్సెలార్ మిట్టల్, బిపిసిఎల్, టిసిఎస్, ఎన్‌టిపిసి, ఎల్‌జి, టాటా పవర్ వంటి అనేక ప్రధాన సంస్థలు రూ.8 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టడానికి, ఐదు లక్షలకుపైగా ఉద్యోగావకాశాలు కల్పించడానికి ముందుకు వచ్చాయన్నారు. కార్యక్రమంలో వరుణ్ గ్రూప్ ఛైర్మన్ ప్రభుకిషోర్, ఎమ్‌డి వరుణ్ దేవ్, డైరెక్టర్ హర్ష, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఎంపి ఎం.శ్రీభరత్, అనకాపల్లి ఎంపి సిఎం రమేష్, నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

వరుణ్ బే శాండ్స్ నిర్మాణ నమూనాను పరిశీలిస్తున్న మంత్రి లోకేష్

రోడ్డు విస్తరణ, ఫ్లైఓవర్ పనులకు శంకుస్థాపన

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో తలపెట్టిన రహదారి విస్తరణ పనులకు, ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి లోకేష్ శంకుస్థాపన చేశారు. రహదారి విస్తరణ పనుల విషయంలో నిర్వాసితుల ఆమోదయోగ్యంతోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. మహిళలు, రైతన్నలు ఎదురుచూస్తున్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు రెండు నెలల్లో ప్రారంభమవుతాయని చెప్పారు.

సిపిఎం నాయకుల అరెస్టు

అచ్యుతాపురం - అనకాపల్లి రహదారి విస్తరణలో భూములు, గృహాలు కోల్పోతున్న వారికి టిడిఆర్ బాండ్లు వద్దని, పరిహారాన్ని చెక్కు రూపంలో ఇవ్వాలని తిమ్మరాజుపేట జంక్షన్‌లో బాధితులతో కలిసి సిపిఎం నాయకులు ఆందోళనకు దిగారు. పరిహారం కోసం పెద్దపెట్టున నినదించారు. ఈ క్రమంలో పోలీసులు సిపిఎం మండల నాయకులు కర్రి అప్పారావు, సోమునాయుడులను అరెస్టు చేశారు. పోలీసుల నుంచి తప్పించుకుని సాయంత్రం వేళ లోకేష్‌కు బాధితుల సమస్యలపై విన్నవించేందుకు వెళ్తున్న పార్టీ మండల కన్వీనర్ ఆర్.రాము కాలికి గాయమైంది. పోలీసు, ప్రభుత్వ నిర్బంధాన్ని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఓ ప్రకటనలో ఖండించారు.

వాణిజ్య పన్నులశాఖకు ప్రొఫెషనల్ ట్యాక్స్ వసూళ్ల బాధ్యత బదిలీ

- వాణిజ్య పన్నులశాఖ ప్రధాన కమిషనరు అహ్మద్‌బాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విశాఖపట్నం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ల నుంచి ప్రొఫెషనల్ ట్యాక్స్ వసూలు బాధ్యతను వాణిజ్య పన్నుల శాఖకు బదిలీ చేసినట్లు వాణిజ్య పన్నులశాఖ రాష్ట్ర ప్రధాన కమిషనరు అహ్మద్‌బాబు తెలిపారు. ప్రొఫెషనల్ ట్యాక్స్ నమోదు, రిటర్న్ ఫైలింగ్ కోసం ఏప్రిల్ ఒకటి నుంచి కొత్త ఆన్‌లైన్ మాడ్యూల్ ప్రారంభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిఓ ఎంఎస్ నెంబరు 63 ప్రకారం ప్రభుత్వం విశాఖ, విజయవాడల్లో ప్రొఫెషనల్ ట్యాక్స్ వసూలు చేసే బాధ్యత వాణిజ్య పన్నుల శాఖకు అప్పజెప్పారని పేర్కొన్నారు. ప్రొఫెషనల్ ట్యాక్స్‌ను వ్యాపారాలు, వాణిజ్య సంస్థలు, నిపుణులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, జీత భత్యాలు పొందుతున్న ఉద్యోగులు, వార్షికంగా రూ.10 లక్షలకు పైగా టర్నోవర్ కలిగిన జిఎస్‌టి దారులు, నెలకు రూ.15 వేల కంటే ఎక్కువ జీతం చెల్లిస్తున్న నియామకదారులు వారి ఉద్యోగుల తరపున ప్రొఫెషనల్ ట్యాక్స్‌ను కట్టాల్సి ఉంటుందని తెలిపారు. పన్ను చెల్లింపుదారులకు సౌకర్యం సులభంగా ఉండేందుకు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ను అందుబాటులో ఉంచామన్నారు.

పన్ను చెల్లింపుదారులు https;apct.gov.in/gstportal/apindex.aspx లింక్ ద్వారా 'my profession taxportal'లో నమోదు చేసుకుని రిటర్న్ ఫైల్ చేయొచ్చని పేర్కొన్నారు.

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - వత్సవాయి (ఎన్‌టిఆర్ జిల్లా)

అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎన్‌టిఆర్ జిల్లా వత్సవాయి మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. కొత్త వేమవరం గ్రామానికి చెందిన గోపి (29) నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని మిర్చి పంట సాగు చేస్తున్నారు. నాలుగేళ్లుగా నష్టాలు రావడంతో పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులకు వడ్డీల భారం అధికమైంది. ఈ ఏడాది కూడా మిర్చికి తెగుళ్లు సోకడంతో దిగుబడులు తగ్గిపోయాయి. అప్పులు తీరే దారిలేకపోవడంతో ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగు మందు తాగారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వత్సవాయిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. మెరుగైన వైద్యం కోసం జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

గోపి (ఫైల్)

41 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ సర్వజన, సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న 41 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానంలో భర్తీ చేసింది. వైద్య, విద్య డైరెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ఇందుకు సంబంధించిన ఇంటర్వ్యూల ప్రక్రియ పూర్తయింది. స్పెషల్ డ్రైవ్ కింద 41 మంది సూపర్ స్పెషలిస్టులను నియమించింది. వచ్చేవారం అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి వాక్‌ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని వైద్య, విద్య డైరెక్టర్ డిఎస్‌విఎల్ నరసింహం వెల్లడించారు.

ముంబయికి కొడాలి నాని

- గుండె చికిత్స కోసం ప్రత్యేక విమానంలో తరలింపు

ప్రజాశక్తి - గుడివాడ

ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురై హైదరాబాద్‌లోని ఎఐజి ఆసత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి, కృష్ణా జిల్లా గుడివాడ మాజీ శాసనసభ్యులు కొడాలి వెంకటేశ్వరరావు(నాని)ను మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక విమానంలో ముంబయికు తరలించారు. గుండెలో మూడు వాల్వ్‌లు మూసుకుపోవడంతో ఆయనకు అత్యవసర చికిత్స చేయాలని హైదరాబాద్ ఎఐజి ఆస్పత్రి వైద్యులు వెల్లడించారు. మూడు వాల్వ్‌లకు స్టంట్లు వేయడంగానీ లేదా బైపాస్ సర్జరీగానీ అవసరమవుతుందని నిర్ధారించారు. దీంతో కుటుంబ సభ్యులు ప్రత్యేక విమానంలో నానిని ముంబయికి తరలించారు.

6 జిల్లాల్లో 51 కరువు మండలాలు

- తీవ్ర కరువు మండలాలు 37, మధ్యస్థవి 14
- ప్రభుత్వం జిఓ 3 విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా కరువు మండలాలను ప్రకటించింది. 2024-25 రబీ సీజన్ (నైరుతీ రుతుపవనాల వల్ల) ఆయా మండలాల్లో కరువు ఏర్పడినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు సోమవారం జిఓ ఎంఎస్ నెంబరు 3ను విడుదల చేసింది. ఇందులో ఆరు జిల్లాల్లో 51 మండలాలను కరువు మండలాలుగా గుర్తించినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇందులో 37 మండలాలు తీవ్ర కరువు మండలాలుగా ప్రకటించగా, మరో 14 మండలాలను మధ్యస్థ కరువు మండలాలుగా ప్రకటించింది.

తీవ్ర కరువు మండలాలు

ప్రభుత్వం తీవ్ర కరువు మండలాలుగా ప్రకటించిన వాటిలో కర్నూలు జిల్లాలో ఆస్పరి, కల్లూరు, కర్నూలు రూరల్, కర్నూలు అర్బన్, మద్దికెర, ఓర్వకల్లు, గూడూరు, కోడుమూరు, వెల్దుర్తి మండలాలు, నంద్యాల జిల్లాలో కొలిమిగుండ్ల, అనంతపురం జిల్లాలో బెలుగుప్ప, గుంతకల్లు, పెద్దవడుగూరు, తాడిపత్రి, ఎల్లనూరు, యాడికి మండలాలు, శ్రీసత్యసాయి జిల్లాలో రొద్దం, ప్రకాశం జిల్లాలో పుల్లల చెరువు, దొనకొండ, కురిచేడు, మర్రిపూడి, కంభం, తర్లుపాడు, పెదారవీడు, సంతనూతలపాడు, ఒంగోలు, వెలిగండ్ల, బేస్తవారిపేట, కడప జిల్లాలో దువ్వూరు, మైదుకూరు, బ్రహ్మంగారి మఠం, శ్రీ అవధూత కాశీనాయన, కాజీపేట, చాపాడు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, తొండూరు మండలాలు ఉన్నాయి.

మధ్యస్థ కరువు మండలాలు

కర్నూలు జిల్లాలోని పత్తికొండ, నంద్యాల జిల్లా బేతం చెర్ల, బనగానిపల్లి, సంజమల, ఉయ్యాలవాడ, అనంతపురం జిల్లాలో విడపనకల్, శ్రీసత్యసాయి జిల్లాలో తనకల్, ప్రకాశం జిల్లాలో కొనకనమిట్ల, మార్కాపురం, చీమకుర్తి, చంద్రశేఖరపురం, పామూరు, రాచర్ల మండలాలు ఉన్నాయి. వైఎస్ఆర్ కడప జిల్లాలో మైలవరం మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించింది.

మాజీ మంత్రి కాకాణికి మళ్లీ నోటీసులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి పోలీసులు మళ్లీ నోటీసులు అందజేశారు. సోమవారం హైదరాబాదులోని ఆయన నివాసానికి వెళ్లిన పొదలకూరు పోలీసులు మరోమారు నోటీసులు అందజేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు నెల్లూరు రూరల్ డిఎస్‌పి కార్యాలయం వద్ద హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. ఆదివారం నోటీసులు అందజేసి 31వ తేదీన హాజరు కావాలని కోరారు. 31న హైదరాబాదు నుంచి ఆయన రాకపోవడంతో తిరిగి మళ్లీ సోమవారం నోటీసులు అందజేశారు. పొదలకూరు మైనింగ్‌కు సంబంధించి ఆయనపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయనను అదుపులోకి తీసుకుంటారని ప్రచారం జరుగుతోంది. డిఎస్‌పి ఎదుట మంగళవారం కాకాణి హాజరవుతారా? లేదా? అన్నది తేలియాల్సి ఉంది.

పేదరిక నిర్మూలనకు కట్టుబడి ఉన్నాం

- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలనకు కట్టుబడి ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. పి-4లోని ముఖ్యమైన అంశాలన్నీ కేంద్రం ఆలోచనలోనివేనన్నారు. కేంద్రం, రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో సమాంతరంగా వెళ్తున్నాయన్నారు. విజయవాడలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఆమె అధ్యక్షతన జిల్లాల నూతన అధ్యక్షులు, జిల్లా ఇన్‌ఛార్జులు, ఆహ్వానితులతో భేటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంస్థాగత అంశాలు, రాజకీయ కార్యాచరణపై నేతలతో ఆమె చర్చించారు. ఏప్రిల్ 6న పార్టీ ఆవిర్భావ దినోత్సవం, 14న అంబేద్కర్ జయంతి నిర్వహణతోపాటు పోలింగ్ బూత్ స్థాయిలో ఆరు కార్యక్రమాల నిర్వహణపై నేతలకు పలు సూచనలు చేశారు.

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే లక్ష్యం

- సంస్కరణల పేరుతో నిర్వీర్యం
- 12వ పిఆర్‌సి చైర్మన్‌ను నియమించాలి : యుటిఎఫ్
- 1 నుంచి 5 వరకు ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు
- పోరుబాట సదస్సులో తీర్మానం

మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ఉపాధ్యాయుల లక్ష్యం కావాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ బడిని కాపాడుకోవడం ద్వారానే సమాజంలో అందరికీ విద్య అందుతుందని, నైతిక, రాజ్యాంగ విలువలు పరిరక్షించబడతాయని పేర్కొన్నారు. విద్యారంగ, ఆర్థిక సమస్యల సాధనకు ఉత్తరాంధ్ర జిల్లాల పోరుబాట సదస్సును సోమవారం శ్రీకాకుళం జిల్లా అంబేద్కర్ కళావేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచలేకపోగా నాణ్యమైన విద్యను సైతం తీసుకురాలేకపోయాయని విమర్శించారు. పైగా ప్రభుత్వ పాఠశాలల నుంచి గడిచిన ఐదేళ్లలో పది లక్షల మంది విద్యార్థులు బయటకు వెళ్లారని... 12,512 ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారడానికి దోహదపడ్డాయన్నారు. దీనివల్ల సుమారు 25 వేల మంది ఉపాధ్యాయ ఉద్యోగాలు కనుమరుగయ్యాయని తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వం మరోమారు సంస్కరణల పేరుతో తీసుకొస్తున్న విధానం కూడా అదే బాటలో కొనసాగేలా ఉందన్నారు. మోడల్ ప్రైమరీ పాఠశాల పేరుతో మిగిలిన ప్రాథమిక పాఠశాలలో ఉన్న మూడు, నాలుగు, ఐదు తరగతి విద్యార్థులను మ్యాప్ చేయడం వల్ల విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని తెలిపారు. సంస్కరణలు మాని ప్రతి గ్రామ పంచాయతీని యూనిట్‌గా తీసుకుని మోడల్ ప్రాథమిక పాఠశాల అన్ని హంగులతో ఏర్పాటు చేయాలని కోరారు. ప్రాథమికోన్నత పాఠశాలలను యధాతథంగా కొనసాగించాలని, ఉన్నత పాఠశాలలో సమాంతర మీడియంతో పాటు ప్లస్-2 పాఠశాలలు కొనసాగించాలని డిమాండ్ చేశారు.

12వ పిఆర్‌సి నియమిస్తామని, ఆర్థిక బకాయిలు చెల్లిస్తామని ఎన్నికల ముందు చెప్పిన టిడిపి కూటమి ప్రభుత్వం ఇప్పుడు మౌనంగా ఉండడం సరికాదన్నారు. యుటిఎఫ్ నిర్వహించిన పోరుబాట తర్వాత ప్రభుత్వం స్పందించి రూ.6,200 కోట్ల ఆర్థిక బకాయిలను చెల్లించిందని, రూ.25 వేల కోట్ల ఆర్థిక బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. 12వ పిఆర్‌సిని అమలు చేసేలోపు 29 శాతం ఐఆర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏప్రిల్ 15వ తేదీ లోపు స్పందించకపోతే ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి, ఆర్థిక బకాయిల కోసం ఈ నెల ఒకటి నుంచి ఐదో తేదీ వరకు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, విద్యా కమిటీ చైర్మన్, స్కూల్ విద్యా కమిటీ సభ్యులు, తల్లిదండ్రులకు వినతిపత్రాలు సమర్పించాలని తీర్మానించారు. యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహనరావు అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్, ఎస్ మురళీమోహన్, వి లక్ష్మి, కె.విజయగౌరి, గొంటి గిరిధర్, చౌదరి రవీంద్ర, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్ బాబూరావు, బి శ్రీరామ్మూర్తి, ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆడిట్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జెండా ఊపి షిప్ ను ప్రారంభిస్తున్న మంత్రి ఉత్తమ్

ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం ఎగుమతి

- షిప్‌ను ప్రారంభించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి- కాకినాడ

కాకినాడ పోర్టు నుండి ఫిలిప్పీన్ దేశానికి నౌక ద్వారా బియ్యం రవాణాను తెలంగాణ ప్రభుత్వం తరపు ఆ రాష్ట్రానికి చెందిన జలవనరులు, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సోమవారం జెండా ఊపి లాంఛనంగా ప్రారంబించారు. తెలంగాణలో పోర్టులేని నేపథ్యంలో డ్రై పోర్టు నిర్మించాలని అప్పటి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రయత్నించినా కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ఈ ప్రక్రియ కార్యరూపం దాల్చింది. బియ్యం ఎగుమతికి తెలంగాణ ప్రభుత్వం ఫిలిప్పీన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. కాకినాడ పోర్టు నుంచి షిప్ ద్వారా ఎనిమిది లక్షల టన్నుల బియ్యం ఎగుమతికి తెలంగాణ స్టేట్ సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ ఒప్పందం చేసుకుంది. దీనిలో భాగంగా తొలి విడత 12,500 మెట్రిక్ టన్నుల బియ్యం తెలంగాణలోని డ్రై పోర్టు నుంచి కాకినాడ పోర్టుకు వచ్చాయి. ఇక్కడి నుంచి ఈ బియ్యాన్ని పిలిప్పీన్స్‌కు ఎగుమతి చేశారు. ఆదిత్య బిర్లా గ్లోబల్ ట్రేడింగ్ (సింగపూర్) పిటిఇ లిమిటెడ్ ఫిలిప్పీన్స్ ప్రభుత్వం తరపున ఈ రవాణా చేసింది. వియత్నాంకు చెందిన ఎమ్‌వి ట్రంగ్ ఎన్ షిప్ ద్వారా ఈ ఎగుమతి జరిగింది.

బిసిల పట్ల చంద్రబాబుకు చులకన భావం

- పి4 సభ వైఫల్యంతో అనుచిత వ్యాఖ్యలు
- మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కూటమి ప్రభుత్వం నిర్వహించిన పి4 సభ వైఫల్యంతో చంద్రబాబు నాయుడు బిసిలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం పేదల పట్ల ఆయనకున్న చిన్నచూపును స్పష్టం చేస్తోందని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పేదరికాన్ని నిర్మూలించాల్సిన ప్రభుత్వం దాన్నుండి తప్పుకుంటోందని, పేదల జీవితాల్లో వెలుగులు ఇక కలేనని పేర్కొన్నారు. బడుగుల పట్ల చంద్రబాబు నిజస్వరూపం బయటపడిందని పేర్కొన్నారు. హామీల అమలు వైఫల్యాన్ని మళ్లించేందుకు చంద్రబాబు పి4 కార్యక్రమం పెట్టారని, అది కూడా అట్టర్‌ఫ్లాప్ అయిందని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ ఒకవర్గం వారికి సొంతం అన్నట్లు వ్యవహరిస్తూ పేదలు, దళితులు, బిసిలను చులకనగా చూస్తున్నారని తెలిపారు. పి4 సభలో ఊకదంపుల ఉపన్యాసాలిచ్చి వినకలేక వెళ్లిపోతున్న వారిపట్ల ఆయన చేసిన వ్యాఖ్యలు అన్యాయంగా ఉన్నాయన్నారు.

సర్వేలపై సర్వేలు

- ఉక్కిరిబిక్కిరవుతున్న సచివాలయ ఉద్యోగులు
- సంబంధం లేని శాఖల పనుల అప్పగింతతో తీవ్ర పని భారం

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన అనేక అంశాలపై క్షేత్ర స్థాయిలో సమాచారం తెలుసుకునేందుకు సచివాలయ ఉద్యోగులతో ఉన్నతాధికారులు పలు రకాల సర్వేలు చేయిస్తున్నారు. ఒక సర్వే పూర్తవ్వగానే మరో సర్వే బాధ్యతలు అప్పగిస్తున్నారు. దీంతో, ఉద్యోగులు క్షేత్ర స్థాయి సర్వేలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. సచివాలయ ఉద్యోగుల సంఖ్య తక్కువగా ఉండడం, ఇతర ప్రాంతాల బాధ్యతలు కూడా వారికే అప్పగించడంతో పనిభారం మరింత పెరిగింది. దీంతో, వివిధ ధ్రువపత్రాలు, ఇతర పనుల కోసం సచివాలయాలకు వచ్చే వారికి వారు అందుబాటులో ఉండలేకపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 11 మంది, పట్టణ ప్రాంతాల్లో పది ఉద్యోగులతో గత ప్రభుత్వం సచివాలయాలను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో ఏడుగురు, పట్టణ ప్రాంతాల్లో ఆరుగురు మంది మాత్రమే ఉంటున్నారు. బ్యాంకర్లు తమ ఖాతాదారుల ఆధార్ లింక్, ఇకెవైసి బాధ్యతలను కూడా ఇటీవల సచివాలయాల ఉద్యోగులకు అప్పగించడం వివాదస్పదమైంది. ఈ పనిని బ్యాంకు ఉద్యోగులు చేయాల్సి ఉండగా వివిధ పథకాల కింద నిధులు జమ చేసే పేరుతో అధికారులు ఈ బాధ్యతలను తమకే అప్పగించారని సచివాయాల ఉద్యోగులు వాపోతున్నారు. ఐటి శాఖ చేయాల్సిన వర్క్ ఫ్రం హోం సిటిజన్స్ గుర్తింపు సర్వేనూ తమకే అప్పగించినట్టు చెబుతున్నారు. తాజాగా పి4 సర్వే మొత్తం సచివాలయాలకు అప్పగించారు. పరిశ్రమల శాఖ నిర్వహించాల్సిన ఎంఎస్ఎంఇ సంస్థల గుర్తింపును తమకే అప్పగించారని సచివాలయాల ఉద్యోగులు వాపోతున్నారు.

సర్వే చేస్తున్న సచివాలయాల ఉద్యోగులు (ఫైల్ ఫొటో)

తుపాన్లు, వరదలు, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ఇబ్బందులు తలెత్తకుండా హౌస్ హోల్డ్ మ్యాపింగ్, వ్యక్తుల నివాసిత గుర్తింపు వివరాల నమోదుకు ఇంటి ఫొటోలు, జియోట్యాగింగ్ బాధ్యతలు ఇటీవల సచివాలయాల ఉద్యోగులు పూర్తి చేశారు. నేషనల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా చిన్నారులను గుర్తించే, ఆధార్‌లో నమోదు చేయించే బాధ్యతలను కూడా వారికే అప్పగించారు. చర్మకారులకు పలు పథకాల అమలుకు లబ్ధిదారులను గుర్తించడం, పింఛనుదారుల్లో అనర్హుల గుర్తింపునకు వారికి నోటీసులు జారీ చేయడం, వికలాంగులను తిరిగి వైద్య పరీక్షలకు పంపడం తదితర పనులను సచివాలయ ఉద్యోగులతోనే చేయిస్తున్నారు. సహకార సంఘాల్లో రికార్డుల కంప్యూటీకరణలో భాగంగా రైతులకు ఇకెవైసి చేయాల్సిన సంబంధిత శాఖ ఉద్యోగులకు కాకుండా ఈ పని కూడా సచివాలయాల ఉద్యోగులకే అప్పగించారు. సిటిజన్ గుర్తింపు గుర్తింపు సర్వే మున్సిపల్, గ్రామ పంచాయతీలు చేయాల్సి ఉండగా ఈ పని కూడా సచివాలయ ఉద్యోగులతో చేయిస్తున్నారు. రైతులకు సంబంధించిన భూ ఆధార్ నమోదును సచివాలయాల్లోని వ్యవసాయ సహాయకుడికి అప్పగించారు. బియ్యం కార్డుల్లోని సభ్యులు ఇకెవైసి బాధ్యతను విఆర్ఓ చేయాల్సి ఉండగా, ఈ పని కూడా తమకే అప్పగించారని సచివాలయ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో వలంటీర్లు చేసిన ప్రతి పనినీ సచివాలయాల ఉద్యోగులకు అప్పగించారు. వివిధ శాఖల ఉద్యోగులు చేయాల్సిన అన్ని పనులనూ తమకే అప్పగిస్తున్నారని, దీనివల్ల సచివాలయాలకు వచ్చే ప్రజలకు ఉద్యోగులు అందుబాటులో ఉండలేకపోతున్నారని,.తద్వారా పౌర సేవల్లో కొంత జాప్యం జరుగుతున్న మాట వాస్తవమేనని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని సచివాలయాల ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.అంకమ్మరావు తెలిపారు. మున్సిపాలిటీల్లో, మండల పరిషత్తుల్లో అనేకమంది ఉద్యోగులు ఉన్నా ప్రతి పనికీ సచివాలయాల ఉద్యోగులకు అప్పగించేస్తున్నారని ఆయన చెప్పారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులపై పని భారం తగ్గించాలని, సంబంధం లేని పనులు అప్పగించరాదని డిమాండ్ చేశారు.

వడ్డీ రేట్లను అర శాతం తగ్గిస్తే మంచిది

- ఆర్థిక నిపుణులు

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా రెపోరేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తే మంచిదని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రుణాలు భారమైన వేళ ఈ సూచనపై ఆర్‌బిఐ సానుకూలంగా నిర్ణయం తీసుకుంటే బాగుండని భావిస్తున్నారు. ఏప్రిల్ రెండో వారంలో జరగనున్న ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన సమీక్షలో కీలక వడ్డీరేట్లను అర శాతం వరకు తగ్గించాలని పిరమల్ గ్రూప్ చీఫ్ ఎకనామిస్ట్ డెబొపమ్ చౌదరి పేర్కొన్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ గతేడాది సెప్టెంబరు నుంచి వడ్డీ రేట్లను 100 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిందన్నారు. అదే సమయంలో ఆర్‌బిఐ మాత్రం రెపో రేటు మాత్రం 25 బేసిస్ పాయింట్లు మాత్రమే కోత పెట్టిందన్నారు. ప్రస్తుతం దేశంలో ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతోన్నందున ఆర్థిక వద్ధికి ఊతమిచ్చేలా వడ్డీరేట్ల తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ఏప్రిల్ 7-9 మధ్య ఆర్‌బిఐ ఎంపిసి భేటీలో రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశాలున్నాయని మరికొందరు నిపుణులు భావిస్తున్నారు. ప్రస్తుతం రెపో రేటు 6.25శాతంగా ఉంది. ఈ ఏడాది చివరికి దీన్ని 5.5 శాతానికి తీసుకొచ్చే అవకాశాలున్నాయని బ్యాంక్ ఆఫ్ అమెరికా గ్లోబల్ రీసెర్చ్ అంచనా వేసింది. ఏప్రిల్‌తో పాటు జూన్, అక్టోబరు నెలల్లో నిర్వహించే ఆర్‌బిఐ సమీక్షల్లోనూ 0.25 శాతం చొప్పున వడ్డీ రేట్లలో కోత ఉండొచ్చని అంచనా వేసింది.

HINDUJA HOUSING FINANCE
రిజిస్టర్డు ఆఫీసు: నం.27-ఎ, డెవలప్డ్ ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గ్యూండీ, చెన్నై-600032.
హెడ్ ఆఫీసు: నం.167-169, 2వ అంతస్తు, అన్నాశాలై, సైదాపేట్, చెన్నై-600015. ఫోన్: 044-30079113.
బహిరంగ ప్రకటన
ఇందుమూలంగా సర్వజనులకు తెలియజేయబడునది ఏమనగా, మెసర్స్ హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అనునది ఇందుమూలంగా ఈ బహిరంగ ప్రకటనను జారీచేస్తుంది. దిగువ జాబితాలోని మా ఒక బ్రాంచిని కొత్త చిరునామాకు మార్చబడినది.
పాత బ్రాంచి చిరునామా: డోర్ నం.54-20-10/1ఎ, ప్లాట్ నం.43, ఎస్‌బిఐ ఎదురుగా, గురునానక్ కాలనీ, కనక దుర్గ గజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ.
ప్రస్తుతమున్న కస్టమర్లు అందరిని కోరబడుచున్నది ఏమనగా, సంప్రదించండి: నూతన బ్రాంచి చిరునామా: 54-16-3/1, 3వ అంతస్తు, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, రోడ్ నం.1, లోయల కాలేజి మేయిన్ గేటు దగ్గర, విజయవాడ-520008. మార్పు తేది: 30.06.2025.
ఈ విషయంలో ఏవేని అసౌకర్యాలుకు తీవ్రంగా చింతిస్తున్నాము.
కంపెనీ సెక్రటరీ
చెన్నై-సిటి.

ఈ ఏడాది 6.5 శాతం వృద్ధి..!

ఇవై అంచనా

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో భారత వృద్ధి రేటు 6.5 శాతంగా ఉండొచ్చని ఇవై ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. 2024-25లో 6.4 శాతంగా నమోదు కావొచ్చని అంచనా వేఇసంది. "ఎన్ఎస్ఓ గణంకాల ప్రకారం.. 2024-25లో 6.5 శాతం వృద్ధి నమోదవ్వాలంటే గడిచిన జనవరి-మార్చి త్రైమాసికంలో జిడిపి 7.6 శాతం పెరగాలి. దీన్ని సాధించాలంటే ప్రయివేటు తుది వినియోగ వ్యయం వృద్ధి 9.9 శాతంగా ఉండాలి. ఈ స్థాయిలో ఇటీవలి సంవత్సరాల్లో వృద్ధి నమోదు కాలేదు. దీనికి ప్రత్యామ్నా యంగా ప్రభుత్వ మూలధన వ్యయం పెరగాల్సి ఉంది." అని ఇవై తెలిపింది. ప్రభుత్వం విద్యపై చేస్తున్న వ్యయాలు ప్రస్తు తం జిడిపిలో 4.6 శాతంగా ఉండగా, 2048 నాటికి 6.5 శాతానికి పెంచాలని ఇవై నివేదిక సూచించింది. ఆరోగ్యంపై 2021లో జిడిపిలో 1.1 శాతానికి సమానమైన నిధులు ఖర్చు చేయగా, 2048 కల్లా దీన్ని 3.8 శాతానికి చేర్చాల్సిన అవసరం ఉందని ఇవై ఇండియా చీఫ్ పాలసీ అడ్వైజర్ డికె శ్రీవాత్సవ సూచించారు.

నిస్సాన్ ఇండియాలో రెనాల్ట్‌కు 51 శాతం వాటా

న్యూఢిల్లీ : భారత్‌లోని రెనాల్ట్ నిస్సాన్ ఆటోమొటివ్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ భాగస్వామ్య సంస్థలోని నిస్సాన్‌కు చెందిన 51 శాతం వాటాను రెనాల్ట్ కొనుగోలు చేసినట్లు వెల్లడించింది. దీంతో ఇక రెనాల్ట్ గ్రూప్ 100 శాతం వాటాలను స్వాధీనం చేసుకోనున్నట్లు పేర్కొంది. కాగా.. ఈ లావాదేవీకి సంబంధించిన ఆర్థిక వివరాలను ఆ కంపెనీ వెల్లడించలేదు. దీనికి సంబంధించి రెనాల్ట్ గ్రూప్, నిస్సాన్ సంస్థలు వాటా కొనుగోలు ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ లావాదేవీ పూర్తయిన తర్వాత రెనాల్ట్ గ్రూప్ రెనాల్ట్ నిస్సాన్ ఆటోమోటివ్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ (ఆర్ఎన్ఐపిఎల్)లో 100 శాతం వాటాను కలిగి ఉంటుంది. ఈ సంస్థలో 2025లో భారీగా పెట్టుబడులు పెట్టనున్నట్లు ఆర్ఎన్ఐపిఎల్ తెలిపింది.

విఐలో కేంద్రానికి పెరిగిన వాటా

- ఇక ప్రభుత్వానికి 48.99 శాతం
- స్పెక్ట్రం బకాయిల కింద వాటాల పెంపు

న్యూఢిల్లీ : ప్రయివేటు రంగంలోని వొడాఫోన్ ఐడియా (విఐ)లో కేంద్రం వాటా 48.99 శాతానికి చేరనుంది. ఆ కంపెనీ బకాయిపడిన స్పెక్ట్రమ్ వేలం మొత్తాన్ని తన వాటాగా మార్చుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. స్పెక్ట్రం కోసం విఐ చెల్లించాల్సిన మొత్తానికి సంబంధించి తాజాగా ఈక్విటీ షేర్లను ప్రభుత్వానికి కేటాయిస్తున్నట్లు వొడాఫోన్ ఐడియా వెల్లడించింది. అప్పుల్లో కూరుకుపోయిన విఐలో ప్రస్తుతం కేంద్రం 22.6 శాతం వాటాతో అతిపెద్ద వాటాదారుగా ఉంది. గతంలో విఐ వేలంలో కొనుగోలు చేసిన స్పెక్ట్రానికి సంబంధించి బకాయిలు, మారటోరియం అనంతరం చెల్లించాల్సిన రుణాలను సంస్థలో ఈక్విటీగా మార్చుకునేందుకు ప్రభుత్వం అంగీకరించడంతో వాటా భారీగా పెరగనుంది. ఈ బకాయిల కోసం రూ.10 ముఖ విలువ కలిగిన 3,695 కోట్ల షేర్లను 30 రోజుల్లోగా వొడాఫోన్ ఐడియా జారీ చేయాల్సి ఉంటుంది. వీటి విలువ రూ.36,950 కోట్లుగా ఉంది. కేంద్రానికి వాటాల కేటాయింపునకు సంబంధించి విఐ ఆదివారం రెగ్యులేటరీ సంస్థలకు సమాచారం ఇచ్చింది. దీంతో విఐలో కేంద్రం వాటా 48.99 శాతానికి చేరనుంది. అనంతరం వొడాఫోన్ ప్రమోటర్లకు 14.76 శాతం, ఐడియా ప్రమోటర్లకు 22.56 చొప్పున కంపెనీలో వాటాలు ఉంటాయి. కమ్యూనికేషన్స్ మంత్రిత్వశాఖ సెప్టెంబర్ 2021 సంస్కరణ, టెలికాం రంగానికి సపోర్ట్ ప్యాకేజీకి అనుగుణంగా తాత్కాలిక నిషేధం ముగిసిన తర్వాత తిరిగి చెల్లించాల్సిన వాయిదా వేసిన బకాయిలతో సహా స్పెక్ట్రమ్ వేలం బకాయిలను భారత ప్రభుత్వానికి జారీ చేసే ఈక్విటీ షేర్లుగా మార్చాలని విఐ నిర్ణయించింది. ప్రమోటర్లు కంపెనీపై కార్యాచరణ నియంత్రణను కొనసాగిస్తారని ఫైలింగ్‌లో పేర్కొంది.

బహిరంగ ప్రకటన
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ (అప్లికేషన్ టు అడ్జుడికేటింగ్ అథారిటీ ఫర్ బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారెంటర్స్ టు కార్పొరేట్ డెటార్స్) రూల్స్, 2019లోని రూల్ 9(1) క్రింద)

మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్ యొక్క పర్సనల్ గ్యారెంటర్ శ్రీమతి ఎన్.లీలా కమల కమారి యొక్క రుణదాతలు శ్రద్ధ వహించుటకు

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా (ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ (అప్లికేషన్ టు అడ్జుడికేటింగ్ అథారిటీ ఫర్ బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారెంటర్స్ టు కార్పొరేట్ డెటార్స్) రూల్స్, 2019లోని రూల్ 9(1) ప్రకారం సి.పి.(ఐబి) నెం.329/95/హెచ్‌డిబి/2022, తేది.26.03.2025నాటి ఉత్తర్వు (28.03. 2025న ఉత్తర్వు అందుబాటులోకి వచ్చింది)లో ఉత్తర్వు నెం.ఐ.ఏ.(ఐబిసి) నెం.2351 ఆఫ్ 2024 ద్వారా శ్రీమతి ఎన్.లీలా కమల కుమారి, భర్త అంకప్పచౌధరి, నివాసం:ఇ.నెం.9-1-12, వినాయక స్ట్రీట్, నిడుబ్రోలు, పొన్నూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522124 వారిపై బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ప్రారంభమైనదిగా ఆదేశించబడినది.
ఎన్.లీలా కమల కుమారి, బ్యాంక్రప్ట్ యొక్క రుణదాతలను వారి క్లెయింలను దిగువ పేర్కొన్న చిరునామా వద్ద బ్యాంక్రప్టసీ ట్రస్టీకు 08.04.2025న లేదా ముందుగా రుజువు మరియు మద్దతు పత్రాలతో ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ రూపంలో లేదా కొరియర్, స్పీడ్‌పోస్ట్ లేదా రిజిష్టర్డు లేఖ ద్వారా సమర్పించాల్సిందిగా తెలియజేయనైనది.

	బ్యాంక్రప్ట్ వివరాలు	
1.	బ్యాంక్రప్ట్ పేరు	శ్రీమతి ఎన్.లీలా కమల కుమారి
2.	బ్యాంక్రప్ట్ చిరునామా	నివాసం: 9-1-12, వినాయక వీధి, నిడుబ్రోలు, పొన్నూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522124
3.	బ్యాంక్రప్ట్ ప్రారంభ తేది	26.03.2025 (ఆర్డర్ 28.03.2025న అందుబాటులోకి వచ్చింది)
4.	క్లెయిమ్‌లను సమర్పించడానికి చివరి తేదీ	08.04.2025
	బ్యాంక్రప్టసీ ట్రస్టీ వివరాలు	
5.	బ్యాంక్రప్టసీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబర్	ఎం. మధుసూధన రెడ్డి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427 AFA No. AA1/11427/02/311225/107442 31-12-2025 వరకు చెల్లుతుంది
6.	బోర్డులో నమోదు చేసుకున్న బ్యాంక్రప్టసీ ట్రస్టీ చిరునామా మరియు ఈ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034, ఇమెయిల్: mmreddyandco@gmail.com
7.	బ్యాంక్రప్టసీ ట్రస్టీతో ఉత్తర ప్రత్యుత్తరాల కోసం ఉపయోగించాల్సిన చిరునామా మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034, ఇమెయిల్: btprismack@gmail.com ల్యాండ్ లైన్ నెం.040-23418836

గమనిక: తప్పుడు లేదా తప్పుదారి పట్టించే క్లెయిమ్ రుజువులను సమర్పించడం వలన ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీ కోడ్, 2016 మరియు వర్తించే ఏవైనా ఇతర చట్టాల నిబంధనల ప్రకారం జరిమానాలు లేదా జైలు శిక్ష విధించబడుతుంది.

మలిగి మధుసూధన రెడ్డి
బ్యాంక్రప్టీ ట్రస్టీ
మెస్సర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్‌కు శ్రీమతి ఎన్.లీలా కమల కుమారి పిజి విషయంలో
రిజిస్ట్రేషన్ నెం. Reg.No:IBBI/IPA-001/IP-P00843/2017- 2018/11427
AFA No. AA1/11427/02/311225/107442 Valid up to 31-12-2025
Email:btprismack@gmail.com
తేది: 01-04-2025
ప్రదేశం: హైదరాబాద్

బహిరంగ ప్రకటన
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ (అప్లికేషన్ టు అడ్జుడికేటింగ్ అథారిటీ ఫర్ బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారెంటర్స్ టు కార్పొరేట్ డెటార్స్) రూల్స్, 2019లోని రూల్ 9(1) క్రింద)

మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్ యొక్క పర్సనల్ గ్యారెంటర్ శ్రీ. నన్నపనేని అన్నారావు యొక్క రుణదాతలు శ్రద్ధ వహించుటకు

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా (ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ (అప్లికేషన్ టు అడ్జుడికేటింగ్ అథారిటీ ఫర్ బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారెంటర్స్ టు కార్పొరేట్ డెటార్స్) రూల్స్, 2019లోని రూల్ 9(1) ప్రకారం సి.పి.(ఐబి) నెం.337/95/హెచ్‌డిబి/2022, తేది.26.03.2025నాటి ఉత్తర్వు (28.03. 2025న ఉత్తర్వు అందుబాటులోకి వచ్చింది)లో గౌరవ ఎన్‌సిఎల్టీ ఉత్తర్వు నెం.కంపెనీ పిటిషన్ ఐ.ఏ.(ఐబిసి) నెం.2318 ఆఫ్ 2024 ద్వారా శ్రీ.నన్నపనేని అన్నారావు, తండ్రి వెంకటసుబ్బరావు, నివాసం: ఇ.నెం.9-1-12, వినాయక స్ట్రీట్, నిడుబ్రోలు, పొన్నూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522124 వారిపై బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ప్రారంభమైనదిగా ఆదేశించబడినది.
శ్రీ.నన్నపనేని అన్నారావు యొక్క రుణదాతలను వారి క్లెయింలను దిగువ పేర్కొన్న చిరునామా వద్ద బ్యాంక్రప్టసీ ట్రస్టీకు 08.04.2025న లేదా ముందుగా రుజువు మరియు మద్దతు పత్రాలతో ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ రూపంలో లేదా కొరియర్, స్పీడ్ పోస్ట్ లేదా రిజిష్టర్డు లేఖ ద్వారా సమర్పించాల్సిందిగా తెలియజేయనైనది.

	బ్యాంక్రప్ట్ వివరాలు	
1.	బ్యాంక్రప్ట్ పేరు	శ్రీ. నన్నపనేని అన్నారావు
2.	బ్యాంక్రప్ట్ చిరునామా	నివాసం: 9-1-12, వినాయక వీధి, నిడుబ్రోలు, పొన్నూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522124
3.	బ్యాంక్రప్ట్ ప్రారంభ తేది	26.03.2025 (ఆర్డర్ 28.03.2025న అందుబాటులోకి వచ్చింది)
4.	క్లెయిమ్‌లను సమర్పించడానికి చివరి తేదీ	08.04.2025
	బ్యాంక్రప్టసీ ట్రస్టీ వివరాలు	
5.	బ్యాంక్రప్టసీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబర్	ఎం. మధుసూధన రెడ్డి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427 AFA No. AA1/11427/02/311225/107442 31-12-2025 వరకు చెల్లుతుంది
6.	బోర్డులో నమోదు చేసుకున్న బ్యాంక్రప్టసీ ట్రస్టీ చిరునామా మరియు ఈ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034, ఇమెయిల్: mmreddyandco@gmail.com
7.	బ్యాంక్రప్టసీ ట్రస్టీతో ఉత్తర ప్రత్యుత్తరాల కోసం ఉపయోగించాల్సిన చిరునామా మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034, ఇమెయిల్: btprismack@gmail.com ల్యాండ్ లైన్ నెం.040-23418836

గమనిక: తప్పుడు లేదా తప్పుదారి పట్టించే క్లెయిమ్ రుజువులను సమర్పించడం వలన ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీ కోడ్, 2016 మరియు వర్తించే ఏవైనా ఇతర చట్టాల నిబంధనల ప్రకారం జరిమానాలు లేదా జైలు శిక్ష విధించబడుతుంది.

మలిగి మధుసూధన రెడ్డి
బ్యాంక్రప్టీ ట్రస్టీ
మెస్సర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్‌కు శ్రీ.నన్నపనేని అన్నారావు పిజి విషయంలో
రిజిస్ట్రేషన్ నెం. Reg.No:IBBI/IPA-001/IP-P00843/2017- 2018/11427
AFA No. AA1/11427/02/311225/107442 Valid up to 31-12-2025
Email:btprismack@gmail.com
తేది: 01-04-2025
ప్రదేశం: హైదరాబాద్

బహిరంగ ప్రకటన
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ (అప్లికేషన్ టు అడ్జుడికేటింగ్ అథారిటీ ఫర్ బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారెంటర్స్ టు కార్పొరేట్ డెటార్స్) రూల్స్, 2019లోని రూల్ 9(1) క్రింద)

మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్ యొక్క పర్సనల్ గ్యారెంటర్ శ్రీమతి నన్నపనేని చిట్టెమ్మ యొక్క రుణదాతలు శ్రద్ధ వహించుటకు

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా (ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ (అప్లికేషన్ టు అడ్జుడికేటింగ్ అథారిటీ ఫర్ బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారెంటర్స్ టు కార్పొరేట్ డెటార్స్) రూల్స్, 2019లోని రూల్ 9(1) ప్రకారం సి.పి.(ఐబి) నెం.331/95/హెచ్‌డిబి/2022, తేది.26.03.2025నాటి ఉత్తర్వు (28.03. 2025న ఉత్తర్వు అందుబాటులోకి వచ్చింది)లో ఉత్తర్వు నెం.ఐ.ఏ.(ఐబిసి) నెం.2350 ఆఫ్ 2024లో శ్రీమతి నన్నపనేని చిట్టెమ్మ భర్త వెంకట సుబ్బరావు, నివాసం: ఇ.నెం.9-1-12, వినాయక స్ట్రీట్, నిడుబ్రోలు, పొన్నూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522124 వారిపై బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ప్రారంభమైనదిగా ఆదేశించబడినది.
శ్రీమతి నన్నపనేని చిట్టెమ్మ యొక్క రుణదాతలను వారి క్లెయింలను దిగువ పేర్కొన్న చిరునామా వద్ద బ్యాంక్రప్టసీ ట్రస్టీకు 08.04.2025న లేదా ముందుగా రుజువు మరియు మద్దతు పత్రాలతో ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ రూపంలో లేదా కొరియర్, స్పీడ్ పోస్ట్ లేదా రిజిష్టర్డు లేఖ ద్వారా సమర్పించాల్సిందిగా తెలియజేయనైనది.

	బ్యాంక్రప్ట్ వివరాలు	
1.	బ్యాంక్రప్ట్ పేరు	నన్నపనేని చిట్టెమ్మ
2.	బ్యాంక్రప్ట్ చిరునామా	నివాసం: 9-1-12, వినాయక వీధి, నిడుబ్రోలు, పొన్నూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522124
3.	బ్యాంక్రప్ట్ ప్రారంభ తేది	26.03.2025 (ఆర్డర్ 28.032025న అందుబాటులోకి వచ్చింది)
4.	క్లెయిమ్‌లను సమర్పించడానికి చివరి తేదీ	08.04.2025
	బ్యాంక్రప్టసీ ట్రస్టీ వివరాలు	
5.	బ్యాంక్రప్టసీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబర్	ఎం. మధుసూధన రెడ్డి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427 AFA No. AA1/11427/02/311225/107442 31-12-2025 వరకు చెల్లుతుంది
6.	బోర్డులో నమోదు చేసుకున్న బ్యాంక్రప్టసీ ట్రస్టీ చిరునామా మరియు ఈ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034, ఇమెయిల్: mmreddyandco@gmail.com
7.	బ్యాంక్రప్టసీ ట్రస్టీతో ఉత్తర ప్రత్యుత్తరాల కోసం ఉపయోగించాల్సిన చిరునామా మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034, ఇమెయిల్: btprismack@gmail.com ల్యాండ్ లైన్ నెం.040-23418836

గమనిక: తప్పుడు లేదా తప్పుదారి పట్టించే క్లెయిమ్ రుజువులను సమర్పించడం వలన ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీ కోడ్, 2016 మరియు వర్తించే ఏవైనా ఇతర చట్టాల నిబంధనల ప్రకారం జరిమానాలు లేదా జైలు శిక్ష విధించబడుతుంది.

మలిగి మధుసూధన రెడ్డి
బ్యాంక్రప్టీ ట్రస్టీ
మెస్సర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్‌కు నన్నపనేని చిట్టెమ్మ పిజి విషయంలో
రిజిస్ట్రేషన్ నెం. Reg.No:IBBI/IPA-001/IP-P00843/2017- 2018/11427
AFA No. AA1/11427/02/311225/107442 Valid up to 31-12-2025
Email:btprismack@gmail.com
తేది: 01-04-2025
ప్రదేశం: హైదరాబాద్

బహిరంగ ప్రకటన
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ (అప్లికేషన్ టు అడ్జుడికేటింగ్ అథారిటీ ఫర్ బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారెంటర్స్ టు కార్పొరేట్ డెటార్స్) రూల్స్, 2019లోని రూల్ 9(1) క్రింద)

మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్ యొక్క పర్సనల్ గ్యారెంటర్ శ్రీ.నన్నపనేని అంకప్ప చౌదరి యొక్క రుణదాతలు శ్రద్ధ వహించుటకు

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా (ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ (అప్లికేషన్ టు అడ్జుడికేటింగ్ అథారిటీ ఫర్ బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారెంటర్స్ టు కార్పొరేట్ డెటార్స్) రూల్స్, 2019లోని రూల్ 9(1) ప్రకారం సి.పి.(ఐబి)నెం.333/95/హెచ్‌డిబి/2022, తేది.26.03.2025నాటి ఉత్తర్వు (28.03. 2025న ఉత్తర్వు అందుబాటులోకి వచ్చింది)లో ఉత్తర్వు నెం.ఐ.ఏ.(ఐబిసి) నెం.2349 ఆఫ్ 2024లో శ్రీ. నన్నపనేని అంకప్ప చౌదరి, తండ్రి వెంకట సుబ్బరావు, నివాసం: ఇ.నెం.9-1-12, వినాయక స్ట్రీట్, నిడుబ్రోలు, పొన్నూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522124 వారిపై బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ప్రారంభమైనదిగా ఆదేశించబడినది.
శ్రీ. నన్నపనేని అంకప్ప చౌదరి, బ్యాంక్రప్ట్ యొక్క రుణదాతలను వారి క్లెయింలను దిగువ పేర్కొన్న చిరునామా వద్ద బ్యాంక్రప్టసీ ట్రస్టీకు 08.04.2025న లేదా ముందుగా రుజువు మరియు మద్దతు పత్రాలతో ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ రూపంలో లేదా కొరియర్, స్పీడ్ పోస్ట్ లేదా రిజిష్టర్డు లేఖ ద్వారా సమర్పించాల్సిందిగా తెలియజేయనైనది.

	బ్యాంక్రప్ట్ వివరాలు	
1.	బ్యాంక్రప్ట్ పేరు	శ్రీ. నన్నపనేని అంకప్ప చౌదరి
2.	బ్యాంక్రప్ట్ చిరునామా	నివాసం: 9-1-12, వినాయక వీధి, నిడుబ్రోలు, పొన్నూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522124
3.	బ్యాంక్రప్ట్ ప్రారంభ తేది	26.03.2025 (ఆర్డర్ 28.032025న అందుబాటులోకి వచ్చింది)
4.	క్లెయిమ్‌లను సమర్పించడానికి చివరి తేదీ	08-04-2025
	బ్యాంక్రప్టసీ ట్రస్టీ వివరాలు	
5.	బ్యాంక్రప్టసీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబర్	ఎం. మధుసూధన రెడ్డి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427 AFA No. AA1/11427/02/311225/107442 31-12-2025 వరకు చెల్లుతుంది
6.	బోర్డులో నమోదు చేసుకున్న బ్యాంక్రప్టసీ ట్రస్టీ చిరునామా మరియు ఈ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034, ఇమెయిల్: mmreddyandco@gmail.com
7.	బ్యాంక్రప్టసీ ట్రస్టీతో ఉత్తర ప్రత్యుత్తరాల కోసం ఉపయోగించాల్సిన చిరునామా మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034, ఇమెయిల్: btprismack@gmail.com ల్యాండ్ లైన్ నెం.040-23418836

గమనిక: తప్పుడు లేదా తప్పుదారి పట్టించే క్లెయిమ్ రుజువులను సమర్పించడం వలన ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీ కోడ్, 2016 మరియు వర్తించే ఏవైనా ఇతర చట్టాల నిబంధనల ప్రకారం జరిమానాలు లేదా జైలు శిక్ష విధించబడుతుంది.

మలిగి మధుసూధన రెడ్డి
బ్యాంక్రప్టీ ట్రస్టీ
మెస్సర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్‌కు శ్రీ.నన్నపనేని అంకప్ప చౌదరి పిజి విషయంలో
Reg. No. IBBI/ IPA-001/IP-P00843/ 2017-2018/11427
AA1/11427/02/311225/107442, valid up to 31-12-2025
Landline: 040-23418836 Email:btprismack@gmail.com
తేది: 01-04-2025
ప్రదేశం: హైదరాబాద్

సంపాదకీయం

'శ్రీమంతుడు'!

పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్‌నర్‌షిప్ (పి-4) విధానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం ఉగాది పండగ రోజున ప్రారంభించారు. 'స్వర్ణాంధ్ర విజన్-2047' లక్ష్య సాధనకు పి-4 ఒక తిరుగులేని ఆయుధంగా ఘంటాపథం చేశారు. ఆగస్టు 15కు ఒక రూపం తీసుకొచ్చి వచ్చే ఉగాది రోజున పి-4 ప్రగతిని ప్రజల ముందుంచుతామన్నారు. 'విజన్' సాకారం కోసం కూటమి ప్రభుత్వం నిర్దేశించుకున్న పది సూత్రాల్లో సున్నా స్థాయికి పేదరిక నిర్మూలన (జీరో పావర్టీ) ఒకటి. కాగా 2047 వరకు ఆగకుండా 2029 నాటికే జీరో పావర్టీ టార్గెట్‌ను చేరేందుకు రూపొందించామంటున్న పాలసీ పి-4. సమాజంలో పైస్థాయిలో సంపన్నులుగా ఉన్న పది శాతం మంది చేయూత ద్వారా సొసైటీలో అట్టడుగున కటిక దరిద్రంలో మగ్గుతున్న ఇరవై శాతం మందిని ఆర్థికంగా పైకి తీసుకురావడమే తాము కనిపెట్టిన కొత్త విధాన సారాంశంగా సర్కారు ఊదరకొడుతోంది. డబ్బులు సంపాదించిన పారిశ్రామిక, విద్య, వ్యాపార, వాణిజ్య రంగాల్లోని ప్రముఖులు పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలని పిలుపునిచ్చింది. పేదలను అక్కున చేర్చుకునే సంపన్నులను మార్గదర్శకులుగా, లబ్ధి పొందే పేదలను బంగారు కుటుంబాలుగా పేర్కొంది. ప్రభుత్వం పేదలకు పథకాలిస్తే, ధనికులు వారికి కెరీర్‌పై మార్గదర్శనం గావించి ప్రయోజకులను చేయాలంటోంది. ఇవన్నీ వింటుంటే చంద్రబాబు మొదట్లో ప్రవేశపెట్టిన జన్మభూమి, కొన్నేళ్ల కిందట వచ్చిన 'శ్రీమంతుడు' సినిమాతో పి-4కు పోలిక కనిపిస్తుంది.

పేదలకు ధనికులు సహాయ పడాలన్న కాన్సెప్టు బానే ఉన్నా ఆ 10 శాతం మంది సంపన్నులను ఈ 20 శాతం మంది పేదలను గుర్తించడం ఎలా? పన్ను చెల్లింపులను బట్టి ధనికులను గుర్తిస్తారేమో! ఇ.డి., సిబిఐ, డిఆర్ఐ వంటి దర్యాప్తు సంస్థల వద్ద కూడా సంపన్నుల సమాచారం దొరికే అవకాశం ఉండవచ్చు. ఇకపోతే పేదల గుర్తింపునకు సర్కారు పెద్ద ప్రశ్నావళిని తయారు చేసి గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో సర్వే చేయించింది. సర్వే అధికారులకు విశేషాధికారాలిచ్చింది. అధికారులు తమ విచక్షణ ప్రకారం టి.వి. ఉందని, కారుందని, పక్కా భవనం ఉందని, భూములున్నాయని రాసేసుకోవచ్చు. ఇదే కొలబద్ద అయితే చాలా మంది పేదలు దారిద్ర్యరేఖను దాటేసి ఉన్నత స్థితికి చేరతారు. ధనికుల దత్తత వలన లాభపడటమేమోగాని, ఉన్న రేషన్ కార్డుకు, పింఛన్లకు, ఇతర ప్రభుత్వ పథకాలకు ఎసరొస్తుందేమోనని పేదలు బెంబేలెత్తుతున్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం రేషన్ బియ్యం పెద్ద ఎత్తున పక్కదారి పడుతున్నాయన్న వంకతో రేషన్ బియ్యం తింటామనే వారికే కార్డులిస్తామంటోంది. అటు మోడీ ప్రభుత్వమేమో, నగదు బదిలీ పాట పాడుతోంది. ఈ తరుణంలో బిజెపి భాగస్వామ్యం కలిగిన టిడిపి కూటమి ప్రభుత్వం వల్లిస్తున్న పి-4 లక్ష్యం నమ్మశక్యం అనిపించదు.

అక్కడి వికసిత్ భారత్ ఇక్కడి స్వర్ణాంధ్ర విజన్ రెండూ కార్పొరేట్ల విచ్చలవిడి దోపిడీకి అనుకూలించేవే. ఒకవైపు కార్పొరేట్ల లాభాల కోసం విధానాలు రూపొందించి మరోవైపు ఆ కార్పొరేట్లనే పేదరిక నిర్మూలన కోసం ముందుకు రావాలనడం బస్సులో పర్సు కొట్టేసిన వ్యక్తే తిరిగి పర్సు పోగొట్టుకున్న వానికి టిక్కెట్ కొనివ్వడం వంటిది. అదాని-సెకి విద్యుత్ సరఫరా ఒప్పందాన్నే తీసుకుంటే ప్రజల నుంచి లక్షల కోట్లను అదనంగా దండుకొని, తిరిగి అదే అదానీ నాలుగు పేద కుటుంబాలను దత్తత తీసుకుంటే లెవల్ అయిపోతుందా! కేంద్రంలో బిజెపి వచ్చాక కార్పొరేట్లకు విధించే పన్నుల శాతం అంతకంతకూ తగ్గుతోంది. ఆ మేరకు ప్రభుత్వానికి లక్షల కోట్ల పన్ను ఆదాయానికి గండి పడుతోంది. కట్టాల్సిన ట్యాక్స్‌లోనూ లక్షల కోట్లు ఎగవేతలే. బ్యాంకుల్లో లక్షల కోట్ల కార్పొరేట్ల రుణాలు మాఫీ అవుతున్నాయి. కార్పొరేట్లకు సహజ వనరులు, ప్రాజెక్టులు, ప్రభుత్వ ఆస్తుల ధారాదత్తం సరేసరి. బిజెపికి కార్పొరేట్లు వందల వేల కోట్ల విరాళాలిచ్చాయని ఎన్నికల బాండ్ల ఉదంతంతో బహిర్గతమైంది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ వంటివి సైతం ట్యాక్స్‌లు ఎగ్గొట్టడానికే. అలాంటిది కార్పొరేట్లతో పేదల అభ్యున్నతిని ఆశించడం మైసూర్ బజ్జీలో మైసూర్‌ను వెతుక్కున్నట్లే! పి-4 విధానపత్రంలో ప్రజలు తమ భూములను, ఆస్తులను కంపెనీలకు అద్దెకు, లీజుకు ఇవ్వడంగా చెప్పబడింది. పేదలకు ఒక వేళ కలిగినా అవి నామమాత్రపు ప్రయోజనాలే. పేదలను బిచ్చగాళ్లుగా తయారు చేస్తుంది. ప్రభుత్వ చిత్తశుద్ధి, బడ్జెట్ వ్యయంతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నది ప్రపంచ అనుభవం.

మహనీయుల మాట



ప్రపంచం మారాలని మనం కోరుకోవడం కాదు. మార్పు మనతో మొదలైతే... ప్రపంచం అదే మారుతుంది.

- లియో టాల్‌స్టాయ్, ప్రసిద్ధ రచయిత

Leo Tolstoy

ప్రజాభిప్రాయం

మెకార్థియిజం వైపుగా....

ట్రంప్ ప్రభుత్వం మెకార్థియిజం కన్నా ఘోరంగా ఉండే విధానాలను చేపడుతోంది. ఇందుకు ఒక నిదర్శనం ట్రంప్ ప్రభుత్వం అక్కడి యూనివర్సిటీల మీద సాగిస్తున్న పెత్తనం. పూర్తిగా రాజ్యాంగ విరుద్ధంగా, యూనివర్సిటీల స్వయంప్రతిపత్తి మీద దాడికి పూనుకుంది. తమ ప్రభుత్వం చెప్పినట్టు నడుచుకోకపోతే కొలంబియా విశ్వవిద్యాలయానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన 450 మిలియన్ల డాలర్ల నిధులను నిలిపివేస్తామని బెదిరించింది. ఆ ఒత్తిడికి కొలంబియన్ యూనివర్సిటీ ఎట్టకేలకు తలొగ్గింది. ఈ విధంగా యూనివర్సిటీల అకడమిక్ కార్యకలాపాలను, వాతావరణాన్ని కేంద్ర ప్రభుత్వ వైఖరికి అనుకూలంగా తప్పనిసరిగా ఉండేలా చేయడం వలన అవన్నీ ప్రభుత్వ సంస్థలుగా మాత్రమే వ్యవహరించేలా దిగజారుతాయి. అక్కడ సృజనాత్మకతకు, విమర్శనాత్మక చర్చలకు ఇక తావు ఉండదు. ట్రంప్ విధానాలు ఈ కోణం నుండి చూసినప్పుడు మెకార్థియిజం కన్నా మరో అడుగు ముందుకెళ్ళాయి.

ప్రస్తుతం ట్రంప్ ప్రభుత్వం స్వేచ్ఛగా భావాలను వ్యక్తం చేస్తున్నవారిని అణగదొక్కుతున్న తీరు చూస్తుంటే 1950 దశకంలో సెనేటర్ జోసెఫ్ మెకార్థీ నాయకత్వంలో ప్రజాస్వామ్యవాదులపై సాగిన వికృతమైన వేట గుర్తుకొస్తోంది. ఆ వేటలో ఒక తరానికి చెందిన మేధావులపై, కళాకారులపై కమ్యూనిస్టులన్న ముద్ర వేసి వారిని బలిపశువుల్ని చేశారు. అంతే కాదు. దాని ప్రభావం అమెరికా దేశపు సృజనాత్మక జీవితాన్ని దశాబ్దాలపాటు దెబ్బతీసింది. డేనియల్ హమ్మెట్, డాల్టన్ ట్రంబో, బెర్టోల్ట్ బ్రెక్ట్, చార్లీ చాప్లిన్ వంటి ప్రముఖ కళాకారులు, రచయితలు, లారెన్స్ క్లీన్, రిచర్డ్ గుడ్విన్, ఇ.హెచ్ నార్మన్, డేనియల్ థార్నర్, మోసెస్ ఫిన్లే, ఒవెన్ లాట్టిమోర్ వంటి విద్యావేత్తలనే గాక, అణుబాంబును తయారు చేయడం కోసం అమెరికా తలపెట్టిన మాన్‌హటన్ ప్రాజెక్టుకు నాయకత్వం వహించిన రాబర్ట్ ఒపెన్ హీమర్, జె.ఎం.కీన్స్‌తో కలిసి బ్రెట్టన్‌వుడ్ సంస్థలను స్థాపించడంలో ముఖ్య పాత్ర పోషించిన హారీ డెక్స్‌టర్ వైట్ వంటి వారిని సైతం మెకార్థియిజం బలి తీసుకుంది. అమెరికాలో కమ్యూనిజం వ్యాప్తి కోసం సాగిన ప్రయత్నాలపై శోధించడానికి ఏర్పాటు చేసిన పలు కమిటీల ముందు వీరంతా హాజరై తమ సంజాయిషీలను ఇచ్చుకోవలసిన స్థితి ఏర్పడింది.

ఈ విధంగా నిరాధారమైన అనుమానాల ప్రాతిపదికన సాగిన వేధింపుల, అణచివేతల పర్యవసానంగా అమెరికా చాలా భారీగా కోల్పోయింది. మెకార్థియిజం కారణంగా తూర్పు, ఆగ్నేయ ఆసియా దేశాల మీద విశేష పరిజ్ఞానం ఉన్న మేధావులను అమెరికా కోల్పోయింది కనుకనే ఆ దేశం వియత్నాం యుద్ధంలో ఇరుక్కుని చేదు అనుభవాలను చవి చూడవలసి వచ్చిందని కొందరు విమర్శకులు భావించారు. ఆ మేధావులనే గనుక కాపాడుకుని వున్నట్లయితే అమెరికా వియత్నాం ఊబిలో కూరుకుపోయి వుండేదికాదని వారు అభిప్రాయపడ్డారు.

ప్రభాత్ పట్నాయక్

అప్పటి మెకార్థియిజంతో పోల్చి ప్రస్తుతం ట్రంప్ చేపడుతున్న వేధింపు చర్యలూ అదేమాదిరిగా ఉన్నాయని చాలామంది భావిస్తున్నారు. కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసర్ బ్రూస్ హిగ్గిన్స్ ఈ అభిప్రాయాన్ని బలంగా వినిపిస్తున్నారు. కేవలం కొద్దిపాటి కేసుల్లో అరెస్టులు, స్వదేశాలకు తిప్పి పంపడాలు వంటివి జరిగినంత మాత్రాన ఏకంగా మెకార్థియిజం తిరిగి వచ్చేసిందని భావించడం అతిగా చూడడమే అని మొదట అనిపించవచ్చు. పైగా ఇప్పటివరకూ ట్రంప్ ప్రభుత్వం తన దాడులకు అక్ష్యాలుగా అమెరికా పౌరులు కానివారిని మాత్రమే ఎంచుకుంది. కాని మెకార్థియిజం అమలు జరిగిన కాలంలో విదేశీయులే కాకుండా, అమెరికన్ పౌరులు కూడా దాని దాడులకు గురయ్యారు.

అయితే, ఇలా సర్దిచెప్పుకున్నంత మాత్రాన అంతా బాగానే ఉందనుకోలేం. ప్రస్తుతానికి మహమ్మద్ ఖలీల్ కేసు ఒక్కటిగానే కనిపించవచ్చు. కాని అటువంటి కేసులు వేలాదిగా తలెత్తే పరిస్థితి ఉంది. మహమ్మద్ ఖలీల్ ఒక అమెరికన్ విద్యార్థి. అతడికి గ్రీన్‌కార్డు ఉంది. అమెరికన్ పౌరురాలిని అతడు వివాహం చేసుకున్నాడు. ఆమె ఎనిమిదో నెల గర్భంతో ఉంది. కాని ఖలీల్‌ని అరెస్టు చేశారు. అతడిని స్వదేశానికి తిప్పి పంపేయబోతున్నారు. గాజా భూభాగం మీద సాగిన జాతి హననాన్ని ఖండిస్తూ కొలంబియా విశ్వవిద్యాలయంలో జరిగిన ప్రదర్శనకు నాయకత్వం వహించడమే ఖలీల్ చేసిన నేరం అని ఆరోపిస్తున్నారు. ఇలా మొదట గ్రీన్ కార్డులు ఉన్నవారిని లక్ష్యంగా చేసుకుని తిప్పి పంపేయడం పూర్తయిన తర్వాత నిరసన ప్రదర్శనల్లో పాల్గొన్న అమెరికన్ పౌరుల వంతు వస్తుంది. "విదేశీ ఉగ్రవాదాన్ని" సమర్థించినందుకు వారినీ శిక్షిస్తారు. స్వేచ్ఛగా తమ భావాలను, నిరసనలను వ్యక్తం చేసినందుకు కొందరిపై వేధింపులకు, అణచివేతలకు పూనుకోవడం ఒకసారి మొదలయ్యాక ఆ అణచివేతలు ఏదో ఒక్క సెక్షన్ ప్రజానీకానికే పరిమితం అవుతాయని అనుకుని స్థిమితపడలేం. అందుచేత అమెరికాలో మెకార్థియిజం తరహాలో అణచివేతలు, వేధింపులు మొదలయ్యాయని మనం భావించడంలో తప్పు లేదు.

వాస్తవానికి ప్రస్తుతం సాగుతున్న అనుమానితుల వేట ఆ నాడు సెనేటర్ జోసెఫ్ మెకార్థీ సాగించిన దానికన్నా ఎక్కువ దుర్మార్గంగా ఉంది. ఇప్పుడు ఖలీల్ కేసులో అమెరికన్ ప్రభుత్వం 1952లో చేసిన 'ఇమ్మిగ్రేషన్ అండ్ నేషనాలిటీ యాక్ట్' లోని క్లాజులను ఉపయోగించడానికి తయారైంది. 'అమెరికాలో నివసించే ఏ విదేశీయుడైనా చేపట్టే కార్యకలాపాల వలన అమెరికా విదేశాంగ విధానం మీద ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని అమెరికా హోం శాఖ కార్యదర్శి భావిస్తే అటువంటి వ్యక్తిని వెంటనే అమెరికా నుండి వెనక్కి పంపేయవచ్చు' అని ఆ చట్టంలో ఉంది. దాని ప్రకారం ఏ విదేశీయుడైనా, అతడికి లేదా ఆమెకు వీసా ఉన్నా, గ్రీన్ కార్డు ఉన్నా సరే అమెరికన్ ప్రభుత్వం అనుసరించే విదేశాంగ విధానాన్ని విమర్శించడానికి వీలు లేదు. ప్రస్తుతం ఖలీల్ కేసులో అతడు హమాస్ అనే 'ఉగ్రవాద' సంస్థతో సంబంధాలు కలిగివున్నట్టు ఆరోపిస్తున్నారు. అలా ఆరోపించడానికి వాళ్ళ వద్ద ఏ ఆధారాలూ లేవు. దానితోబాటు ఖలీల్ 'యూదు వ్యతిరేకత'ను ప్రదర్శిస్తున్నాడని ఆరోపిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా యూదు వ్యతిరేకత వ్యక్తం అయితే దానిపై అమెరికా పోరాడేందుకు కంకణం కట్టుకుంది. ఇప్పుడు ఇజ్రాయిల్ గాజాలో సాగిస్తున్న దారుణ మారణ కాండను గనుక విమర్శిస్తే అది 'యూదు వ్యతిరేకత'గా పరిగణించడం జరుగుతుంది. దానివల్ల అమెరికా విదేశాంగ విధానానికి ఇబ్బంది కలుగుతుంది. అందుకే ఖలీల్‌ను వెనక్కి పంపేయాలని నిర్ణయించారు. ఖలీల్ మాదిరిగా ఎవరైనా అమెరికన్ పౌరుడు గనుక వ్యవహరిస్తే, ఇజ్రాయిల్-వ్యతిరేక ప్రదర్శనల్లో పాల్గొంటే, వాళ్ళు కూడా అమెరికా విదేశాంగ విధానానికి భంగకరంగా నడుచుకున్నట్టే అవుతుంది (అమెరికా విదేశాంగ విధానం అంటే ఇక్కడ ప్రపంచవ్యాప్తంగా అమెరికా సాగించే సామ్రాజ్యవాద పెత్తనం అని మనం గ్రహించాలి.). అప్పుడు అతడిని, అమెరికన్ పౌరుడు అయినప్పటికీ, నిర్బంధంలోకి తీసుకుంటారు.

అంటే, ఇప్పుడు కొనసాగుతున్న అనుమానితుల వేట ఆనాడు జోసెఫ్ మెకార్థీ సాగించిన వేట కన్నా చాలా విస్తృతంగా సాగుతోంది. ఈ వేట కేవలం కమ్యూనిస్టులకు మాత్రమే పరిమితం అయినది కాదు. అమెరికా విదేశాంగ విధానాన్ని విమర్శించడానికి సాహసించినవారు ఎవరైనా వారందరినీ వేటాడుతుంది. పశ్చిమాసియా ప్రాంతంలో ఇజ్రాయిల్ వలసదారులు సాగిస్తున్న దురాక్రమణ విధానాన్ని ప్రశ్నించేవారందరినీ లక్ష్యంగా చేసుకుంటుంది.

మెకార్థియిజం ప్రచ్ఛన్న యుద్ధం (కోల్డ్ వార్) కాలంలో ముందుకొచ్చింది. రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం సోవియట్ యూనియన్ ప్రతిష్ట ప్రపంచవ్యాప్తంగా పెరిగింది. సోషలిస్టు భావాలకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరిగింది. ఆ యుద్ధంలో సోవియట్ యూనియన్ చాలా నష్టపోయింది. తన దేశాన్ని మళ్ళీ పునర్నిర్మించుకోవాలన్నదే ప్రధాన లక్ష్యంగా అది పరిగణించింది. కాని సోవియట్ యూనియన్ ప్రతిష్టను దెబ్బ తీయడమే లక్ష్యంగా చేసుకున్న అమెరికన్ సామ్రాజ్యవాదం తీవ్ర స్థాయిలో దుష్ప్రచారానికి పూనుకుంది. సోవియట్ యూనియన్‌కు విస్తరణ కాంక్ష ఉందని, ఆ విస్తరణను అడ్డుకోవడమే తన లక్ష్యం అని ప్రచారం చేసింది. అంటే మెకార్థియిజం అనేది ఒకానొక ప్రత్యేక పరిస్థితిలో సామ్రాజ్యవాదం అనుసరించిన వ్యూహంలో భాగంగా ముందుకొచ్చింది.

కాని ఇప్పుడు అమెరికా ఆధిపత్యాన్ని కాని, సామ్రాజ్యవాదాన్ని కాని ప్రత్యేకంగా ఏ దేశమూ, ఏ శక్తీ సవాలు చేయడం లేదు. అమెరికాయే ప్రపంచంలో పలు దేశాల ప్రభుత్వాల సార్వభౌమాధికారాన్ని దెబ్బ తీసేందుకు దూకుడుగా వ్యవహరిస్తోంది. అనేక దేశాలు నయా ఉదారవాద విధానాల పర్యవసానంగా తలెత్తిన సంక్షోభంలో చిక్కుకున్నాయి. వాటికి ఆ సంక్షోభం నుంచి బైటపడే దారి తోచడం లేదు. వారిపై మోపబడ్డ ఆర్థిక దిగ్బంధనాల నుండి విమోచన కోరుకుంటున్నారు. ఈ పరిస్థితికి సామ్రాజ్యవాద దోపిడీయే కారణం. అయితే, ఆ దేశాలను సంక్షోభం నుండి బైటకు తేగల మార్గం ఏదీ సామ్రాజ్యవాదం దగ్గర లేదు. నయా ఉదారవాద విధానాల దివాళాకోరుతనానికి ఇది నిదర్శనం. దీనిని కప్పిపుచ్చుకోడానికి అమెరికా తన విమర్శకులందరి నోళ్ళూ మూయించడానికి తంటాలు పడుతోంది.

ట్రంప్ ప్రభుత్వం మెకార్థియిజం కన్నా ఘోరంగా ఉండే విధానాలను చేపడుతోంది. ఇందుకు ఒక నిదర్శనం ట్రంప్ ప్రభుత్వం అక్కడి యూనివర్సిటీల మీద సాగిస్తున్న పెత్తనం. పూర్తిగా రాజ్యాంగ విరుద్ధంగా, యూనివర్సిటీల స్వయంప్రతిపత్తి మీద దాడికి పూనుకుంది. తమ ప్రభుత్వం చెప్పినట్టు నడుచుకోకపోతే కొలంబియా విశ్వవిద్యాలయానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన 450 మిలియన్ల డాలర్ల నిధులను నిలిపివేస్తామని బెదిరించింది. ఆ ఒత్తిడికి కొలంబియన్ యూనివర్సిటీ ఎట్టకేలకు తలొగ్గింది. ఈ విధంగా యూనివర్సిటీల అకడమిక్ కార్యకలాపాలను, వాతావరణాన్ని కేంద్ర ప్రభుత్వ వైఖరికి అనుకూలంగా తప్పనిసరిగా ఉండేలా చేయడం వలన అవన్నీ ప్రభుత్వ సంస్థలుగా మాత్రమే వ్యవహరించేలా దిగజారుతాయి. అక్కడ సృజనాత్మకతకు, విమర్శనాత్మక చర్చలకు ఇక తావు ఉండదు. ట్రంప్ విధానాలు ఈ కోణం నుండి చూసినప్పుడు మెకార్థియిజం కన్నా మరో అడుగు ముందుకెళ్ళాయి.

ఇప్పుడు మనం చూస్తున్నది స్వేచ్ఛా భావనల మీద నయా ఉదారవాదం సాగిస్తున్న దాడిని. ఈ దాడి 1950ల నాటి మెకార్థియిజం కన్నా విస్తృతమైనది. నయా ఫాసిస్టు శక్తుల పాలనలో లేని తక్కిన సామ్రాజ్యవాద దేశాలలో సైతం మనం భావ ప్రకటన మీద, విమర్శ మీద దాడులను చూస్తున్నాం. యూరప్‌లో ఇప్పుడు రష్యా విస్తరణవాదం గురించి బాజాలు మోగించేస్తున్నారు. వాస్తవానికి విస్తరణకు పూనుకున్నది నాటో దేశాలు. రష్యా సరిహద్దుల మీద మోహరించినవి నాటో సైన్యాలు. లిథువానియా సరిహద్దుల్లో మోహరించినవి జర్మన్ సైన్యాలు. కాని రష్యా దురాక్రమణకు పూనుకుంటోందని ప్రచారం చేస్తున్నారు. ఇంకోపక్క ఈ యూరోపియన్ సామ్రాజ్యవాద దేశాలన్నీ గాజా మీద ఇజ్రాయిల్ సాగిస్తున్న దుర్మార్గాలను పూర్తి స్థాయిలో బలపరుస్తున్నాయి. ఇజ్రాయిల్‌ను విమర్శించేందుకు ఎవరైనా ముందుకొస్తే వారిని "యూదు వ్యతిరేకులు" అని ముద్ర వేసి అణచివేస్తున్నాయి. జర్మనీలో అధికారికంగానే గాజాలో జరుగుతున్న మారణకాండ గురించిన చర్చ ఏ సమావేశాల్లోనూ జరపరాదని నిషేధించారు.

ఈ నయా ఉదారవాద సామ్రాజ్యవాద ప్రభుత్వాలన్నీ రాను రాను మరింత నియంతృత్వ రూపాన్ని సంతరించుకుంటున్నాయి. నయా ఫాసిస్టుల పాలనలో ఉన్న దేశాలలో భావప్రకటనా స్వేచ్ఛపై దాడి తీవ్ర స్థాయిలో జరుగుతోంది. అదే సమయంలో ఉదారవాదులని చెప్పుకునే బూర్జువా ప్రభుత్వాలు ఉన్న చోట కూడా పరిస్థితి భిన్నంగా లేదు. ఆ ప్రభుత్వాలు తమ సైనిక వ్యయాన్ని పెంచుకుపోతున్నాయి. తన ప్రభుత్వం సైనిక వ్యయాన్ని పెంచుకోడానికి వీలుగా బడ్జెట్‌లో ద్రవ్యలోటుపై ఉన్న పరిమితిని ఎత్తివేస్తూ జర్మనీ ఇటీవల చట్టం చేసింది. ఫ్రాన్స్, బ్రిటన్ కూడా తమ సైనిక వ్యయాలను పెంచుకుపోతున్నారు. ఈ విధంగా ప్రపంచాన్ని అణచి వేయడానికి సైనిక వ్యయాన్ని పెంచుకుపోయే ధోరణి సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లో వ్యక్తం కావడం రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత కాలంలో ఎన్నడూ లేదు. ఇది ప్రపంచ ప్రజలందరికీ పెను ముప్పుగా పరిణమించగలదు.

(స్వేచ్ఛానుసరణ)

సమస్య

కోనసీమ సమస్యలపై చైతన్య యాత్ర

అందాల కోనసీమ అనంత సమస్యల సీమగా ఉంది. మార్చి 25 నుండి 28 వరకు నాలుగు రోజుల పాటు సిపిఎం అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య సైకిల్ యాత్ర జరిగింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు స్వయంగా ఈ యాత్రలో పాల్గొన్నారు. అమలాపురం పట్టణం, రూరల్, ఉప్పల గుప్తం, అల్లవరం, ముమ్మిడివరం మండలాల్లో మండుటెండలో సైతం సమస్యల గుర్తింపే ధ్యేయంగా యాత్ర సాగింది.

మంచినీళ్లు లేవు

గోదావరి పరవళ్ళు తొక్కే కోనసీమలోని చాలా గ్రామాల్లో తాగేందుకు గుక్కెడు పరిశుభ్రమైన మంచినీళ్లు కరువయ్యాయి. అమలాపురం పట్టణంలోని అత్యంత పేదలు నివసించే వడ్డెర కాలనీ, కార్మిక నగర్‌లో తాగేందుకు నీరు లేక ప్రజలు అల్లాడుతున్నారు. తాండవపల్లి, మన్నా నగర్, ఈదరపల్లి, జై భీమ్ నగర్, విలసవల్లి, వేమనపల్లి, మట్టపర్తి వారి పాలెం, నడిపూడి, నక్క వారి పేట, బండారులంక, గుడాల, వేమవరం గ్రామాల్లో మంచినీరు, డ్రైన్లు సమస్యపై ప్రజలు తమ గోడు చెప్పుకున్నారు. ఈ గ్రామాల్లో కుళాయిలు లేక, ఒకవేళ ఉన్నా నీరు సరిగా రాక, వచ్చినా కొద్దిసేపు రావడంతో శివారు ప్రాంతాల్లో దళిత పేటల గొంతెండుతున్నాయి. వర్షాకాలంలో గోతులు నిండిపోయి నీరు పట్టుకోలేని దుస్థితి అన్ని గ్రామాల్లోనూ కనబడింది. గ్రామాల్లో ఒక్క సీసీ డ్రైన్ కూడా కనిపించలేదు. శివారు ప్రాంతాల మాట అటుంచి పెద్ద పెద్ద గ్రామాల్లోని మెయిన్ వీధుల్లో కూడా డ్రైన్లు లేవు. దోమలు, రోగాలతో ప్రజలు సహ జీవనం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించడంతో స్పందించి పరిష్కరిస్తామని అధికారులు చెప్పారు.

బి.బలరాం

ఉపాధి పనులు లేవు...డబ్బులు రావు..

బృందం పర్యటించిన గ్రామాల్లో ఎక్కడా చట్ట ప్రకారం 100 రోజులు ఉపాధి పని అమలు కావడం లేదు. పని చేయడానికి సిద్ధంగా ఉన్నా పని చూపించడం లేదని స్థానికులు వాపోయారు. ఒక పక్క యంత్రాలతో కోతలు, బెంగాలీ కూలీ కార్మికులతో నాట్లు వేయించడంతో స్థానికంగా తమకు ఉపాధి దొరకడం లేదని కన్నీళ్ల పర్యంతమయ్యారు. తాండవ పల్లిలో 20-25 రోజులు కూడా పని చేయించడం లేదని చెప్పారు. పని కొలతలు పెంచి వేయడం, కూలి రూ.125 నుండి రూ.200 లోపే రావడంతో ఉపాధి కార్మికులు ఉసూరుమంటున్న స్థితి. గ్రామంలో గత సంవత్సరం ఏప్రిల్‌లో చేసిన పనులకు ఈ రోజుకీ డబ్బులు రాలేదని ఎంతో బాధతో చెప్పారు. వామపక్షాలు పోరాడి సాధించిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం దెబ్బ కొడుతున్న వైనాన్ని, రాష్ట్రంలోని అధికార టిడిపి, జనసేన, ప్రతిపక్ష వైసిపి కేంద్రాన్ని ప్రశ్నించడానికి సిద్ధంగా లేకపోవడాన్ని చైతన్య యాత్ర బృందం వారికి వివరించింది. ఈ సమస్యపై యాత్ర బృందం అధికారులతో ఫోన్ ద్వారా సంప్రదించి ప్రశ్నించింది. వేతన బకాయిలను వెంటనే చెల్లిస్తామని అధికారులు చెప్పారు.

బృందం పర్యటించిన గ్రామాల్లో ఎక్కడా చట్ట ప్రకారం 100 రోజులు ఉపాధి పని అమలు కావడం లేదు. పని చేయడానికి సిద్ధంగా ఉన్నా పని చూపించడం లేదని స్థానికులు వాపోయారు. తాండవ పల్లిలో 20-25 రోజులు కూడా పని చేయించడం లేదని చెప్పారు. పని కొలతలు పెంచి వేయడం, కూలి రూ.125 నుండి రూ.200 లోపే రావడంతో ఉపాధి కార్మికులు ఉసూరుమంటున్న స్థితి. గ్రామంలో గత సంవత్సరం ఏప్రిల్‌లో చేసిన పనులకు ఈ రోజుకీ డబ్బులు రాలేదని ఎంతో బాధతో చెప్పారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం వై.జంక్షన్ వద్ద చంద్రబాబు కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం, కమ్యూనిటీ హాల్‌కు కేటాయించిన స్థలాల్లో అక్రమ నిర్మాణాలపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుకు విన్నవిస్తున్న మహిళలు (ఫైల్ ఫొటో)

కాలుష్యం కాటేస్తోంది

పలు గ్రామాల్లో ఆక్వా చెరువుల కాలుష్యంతో ప్రజలు అల్లాడుతున్నారు. తాండవపల్లి మన్నా నగర్ కాలనీవాసులు చెరువుల కాలుష్యాన్ని బృందానికి ప్రత్యక్షంగా చూపించారు. నిబంధనలను ఉల్లంఘించి కాలనీకి నివాస ప్రాంతానికి పక్కనే చెరువులను సాగు చేస్తున్నారు. జనరేటర్ల శబ్దంతో కంటి మీద కునుకుండటం లేదన్నారు. తమ ఇళ్లలో కరెంటు ఉండదని, ఎదురుగా ఆక్వా చెరువులకు మాత్రం 24 గంటలూ కరెంటు ఉంటుందని చెప్పారు. చేపల చెరువులకు అనుమతులు తీసుకుని అక్రమంగా ఉప్పునీటి రొయ్యల సాగు చేస్తుండటంతో తాగే నీరు, భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయి. కొందరు అధికారులు లంచాలు తీసుకుని కిమ్మనకుండా ఉంటున్నారు. ప్రజల గోడు పట్టించుకోవడం లేదు. గతంలో అక్రమ ఆక్వా చెరువులకు వ్యతి రేకంగా గూడాల మట్టపర్తివారి పాలెం ప్రజలు పోరాడి జైలుకు సైతం వెళ్ళి విజయం సాధించిన ఘటనను మహిళలు బృందానికి స్ఫూర్తిదాయకంగా వివరించారు.

శ్మశానాలూ లేవు

పలు గ్రామాల్లో దళితవాడలకు శ్మశాన సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. జై భీమ్ నగర్‌లో భూస్వాములు ఆక్రమించుకోగా కొద్ది స్థలం మాత్రమే మిగిలింది. ఎ.వేమవరం గ్రామంలో దళితుల, వెనకబడిన తరగతుల వారి శ్మశాన స్థలాన్ని కొందరు భూస్వాములు, అమలాపురంలోని ఒక బడా ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యం ఆక్రమించుకుంది. పెద్ద బళ్ళదారి ఆక్రమణకు గురికావడంతో చుట్టూ చాలా దూరం తిరిగి రావాల్సి వస్తున్నది. వర్షాకాలం బాధలు వర్ణనాతీతం. శ్మశానం అడవిలా ఉంది. బాగు చేయడంలేదు. లైట్లు లేవు. శవాలపైనే శవాలను పూడ్చాల్సిన దయనీయ పరిస్థితి. అమలాపురానికి ఐదు కిలోమీటర్ల దూరంలో బోడసకుర్రులో నిర్మించిన టిడ్కో ఇళ్ల వాసులకు అసలు శ్మశాన సౌకర్యమే కల్పించలేదు. బోడసకుర్రు పల్లెపాలెం శ్మశానం ఆక్రమణకు గురైంది. గ్రామస్తులను ఒక ఆసామి బెదిరింపులు సైతం చేస్తున్నాడు. కార్మిక నగర్ దగ్గర అంగన్వాడీ కేంద్రం లేదు. కార్మిక నగర్ శివారు ప్రాంతంలో నిరుపేదలు నివసించే ప్రాంతాల్లో రోడ్లు, మంచినీరు, వీధిలైట్లు లేవు. చెత్తబండి, రేషన్ వ్యాను రావు. పాములతో సహజీవనం అన్నట్లుగా పిల్లలతో భయం భయంగా గడుపుతున్నారు. గ్రామాల్లో చాలా మందికి ఇళ్ల స్థలాలు లేవు. ఇళ్ల నిర్మాణం మధ్యలో ఆగిపోయింది. జై భీమ్ నగర్ కాలనీలో ఇళ్ళ నిర్మాణాలను ఆనుకుని ప్రమాదకరంగా 11 కేవీ విద్యుత్ లైన్ వేశారు. భూస్వాములు తమ స్థలాల నుండి తప్పించి కాలనీ ఇళ్ళ మీదగా పోయేలా చేశారని చెప్పారు. అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకుని లైన్ మార్చి ప్రమాదాలు జరగకుండా చూడాలని బృందం అధికారులను హెచ్చరించింది. తగు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

ఆగిపోయిన మెడికల్ కాలేజీ నిర్మాణం

కామనగరువులో నిర్మిస్తున్న ప్రభుత్వం మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని ప్రభుత్వం అర్ధాంతరంగా ఆపేసింది. రూ.కోట్లతో నిర్మించిన భవనాలు పాడైపోయే పరిస్థితి. రోడ్డు నిర్మాణం పేరుతో తీసుకున్న 30 ఇళ్లకు సరైన నష్టపరిహారం, ప్రత్యామ్నాయంగా స్థలాలు కేటాయించి, ఇళ్ళు నిర్మించి ఇవ్వలేదని పేదలు లబోదిబోమంటున్నారు. వైద్య కళాశాలా లేదు. పైగా ఇళ్లూ పోగొట్టుకున్నామని ఆవేదనతో చెప్పారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులను బ్యాంకు వాయిదాలు చెల్లించమని వేధిస్తున్నారు. తాము డిపాజిట్ కట్టిన సుమారు పది సంవత్సరాలకు ఇళ్ళు స్వాధీనం చేశారని, ఒకవైపున అప్పులకు వడ్డీలు ఇళ్లకు అద్దెలు చెల్లించలేక సతమతమయ్యామన్నారు. ఇళ్లు వచ్చిన సంబరం మిగల్లేదని, వాయిదాల భారం భరించలేకపోతున్నామని చెప్పుకున్నారు. రూ. 50 వేలు, లక్ష చెల్లించిన లబ్ధిదారుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది.

ప్రజాచైతన్య యాత్రతో పైరుకు నీరు

తాండవపల్లి, వన్నె చింతలపూడి గ్రామాల్లో రైతులు, కౌలురైతులది దయనీయమైన పరిస్థితి. వందలాది ఎకరాలకు గత 20, 25 రోజులుగా నీరు లేక నెర్రలు తీసి ఎండిపోయే పరిస్థితి. దాంతో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వెంటనే ఇరిగేషన్ శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లడమేగాక, అధికారులతోనూ మాట్లాడారు. మంత్రి స్పందించి తక్షణం సాగునీటి విడుదలకు అధికారులకు ఆదేశాలిచ్చారు. యంత్రాంగం ఉరుకులు పరుగులతో వచ్చి పొలాలు పరిశీలించి రాత్రికి రాత్రే నీటిని విడుదల చేసింది. పంట చేలు పులకించాయి. రైతులు, కౌలు రైతులు హర్షం వ్యక్తం చేశారు. బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

పేరూరు గ్రామంలో చంద్రబాబు నాయుడు కాలనీలో అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించిన స్థలాన్ని కొందరు ఆక్రమించి అక్రమ నిర్మాణాలకు పూనుకున్నారు. ఆ గ్రామ మహిళలు అధికారుల చుట్టూ కాళ్ళరిగేలా తిరిగినా పట్టించుకోలేదు. యాత్ర బృందం దృష్టికి తీసుకు వచ్చారు. బృందం స్థలాన్ని పరిశీలిస్తుండగా అక్రమార్కులు అమాంతంగా రాష్ట్ర కార్యదర్శిపైనా, మహిళలపైనా దాడికి పూనుకున్నారు. బృందం వారి దాడిని అడ్డుకుంది. మహిళల్లో తీవ్ర ఆగ్రహం, పట్టుదల వ్యక్తమైంది. స్థలాన్ని కాపాడుకుంటామని శపథం చేశారు. అధికారులు ఇప్పటికైనా తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి రెవెన్యూ అధికారులను హెచ్చరించారు. పోలీసు అధికారులకూ విజ్ఞప్తి చేశారు. తగు చర్యలు తీసుకుంటామని అధికారులు స్పందించారు.

ప్రజల వద్దకు స్వయంగా వెళ్లడం, సమస్యలను వినడం, వారి కష్టసుఖాలు తెలుసుకోవడం, స్పందించడం, ప్రజల్ని చైతన్యవంతం చేసి కదిలించడం సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, పరిష్కారం కాకపోతే ఉద్యమానికి సన్నద్ధమవడం లక్ష్యంగా సాగిన ప్రజా చైతన్య యాత్రలు ప్రజానీకంపై పెద్ద ప్రభావమే చూపాయి. జరిగింది కొద్ది రోజులే, తిరిగింది కొంత ప్రాంతమే అయినా ప్రజల్లో ఆలోచనలు రేకెత్తించాయి. ప్రజల్లో చైతన్యాన్ని ధైర్యాన్ని భరోసాను నింపాయి. యాత్రలో పాలొన్న బృందం సభ్యులకు సైతం ఉత్సాహం, ఉత్తేజం కలిగాయి. సమస్యల పరిష్కారానికి కృషి చేసి ప్రజలకు అండగా నిలవాలన్న పట్టుదలను కలిగించాయి. ప్రజలను కదిలిస్తే ప్రభుత్వం, అధికారులు కదులుతారనే ఆత్మవిశ్వాసాన్ని నింపాయి. ఈ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్ళేందుకు ఏప్రిల్ 1న కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమానికి ప్రజలు సంసిద్ధమౌతున్నారు.

/వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, ప్రజా చైతన్య యాత్ర బృంద సభ్యుడు/

మదురైకు బయలుదేరిన జాతాలు

- తమిళనాడు రాష్ట్ర నేతలు నాయకత్వం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సిపిఎం 24వ అఖిల భారత మహాసభ బుధవారం తమిళనాడులోని మదురైలో ప్రారంభం కానుంది. అంతకుముందే తమిళనాడు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బయలుదేరిని అమరవీరుల స్మారక జాతాలు మంగళవారం మదురైకు చేరుకోనున్నాయి. అందులో భాగంగానే జాతాలు సోమవారం ప్రారంభమయ్యాయి. కామ్రేడ్ సింగరవేలర్ స్మారక జాతా చెన్నై నుండి మదురైలోని పార్టీ మహాసభ వేదిక వరకు కొనసాగుతోంది. సిపిఎం తమిళనాడు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కె బాలభారతి జాతాకు నాయకత్వం వహిస్తున్నారు. దీనిలో

బైక్ ర్యాలీ

అమరవీరుల జ్యోతితో నేతలు

మహాసభ సందర్భంగా గోడ రాతలు

వందలాది మంది కామ్రేడ్స్ ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఆ జాతా ప్రారంభం సందర్భంగా చెన్నై శివార్లలోని తాంబరంలో బహిరంగ సభ జరిగింది. విద్యార్థి అమరవీరులు సోము, సెంబు త్యాగాలను గౌరవించే జాతా తూత్తుకుడి నుండి మదురైలోని పార్టీ మహాసభ వేదిక వరకు కొనసాగుతోంది. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు పి సంపత్ ఈ జాతాకు నాయకత్వం వహిస్తున్నారు. విద్యార్థి సంఘం నేతలు, పార్టీ నాయకుల సమక్షంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు కెజి భాస్కరన్‌కు జ్యోతిని అందజేశారు. సేలం జైలు అమరవీరుల స్మారక జాతా సేలం సెంట్రల్ జైలు నుండి ప్రారంభమైంది. 1946లో ఉరితీయబడిన నలుగురు యువ వస్త్ర మిల్లు కార్మికుల జ్ఞాపకార్థం కోయంబత్తూరులోని చిన్నియం పలయం అమరవీరుల జాతా మదురైలోని పార్టీ మహాసభ వేదిక వరకు కొనసాగుతోంది. మాజీ ఎంపి పిఆర్ నటరాజన్ జ్యోతిని అందజేసిన కార్యక్రమంలో వందలాది మంది కామ్రేడ్స్ పాల్గొన్నారు. కోయంబత్తూరు జిల్లా కమిటీ కార్యదర్శి సి పద్మనాభన్, ఇతర నాయకులు హాజరయ్యారు. తిరువయారు యూనియన్ కందియూర్‌లోని వెన్మణి అమరవీరుల స్మారక జాతాకు యూనియన్ కార్యదర్శి ఎ రాజు నాయకత్వం వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి చిన్నైతో పాటు పాండియన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సార్వత్రిక సమ్మెకు ఎస్‌కెఎం మద్దతు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని మే 20న తలపెట్టిన కార్మికుల సార్వత్రిక సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) మద్దతు ఇచ్చింది. ఈ మేరకు సోమవారం ఎస్‌కెఎం ప్రకటన విడుదల చేసింది. పంజాబ్‌లో రైతుల జీవనోపాధి, నిరసన తెలిపే హక్కుపై పెరుగుతున్న దాడి నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను నిర్ణయించడానికి జాతీయ సమన్వయ కమిటీ ఏప్రిల్ 21న న్యూఢిల్లీలో జాతీయ కౌన్సిల్ (జనరల్ బాడీ) సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఎస్‌కెఎం నిర్ణయించింది.

భారతదేశం నుండి ఎగుమతులపై పరస్పర సుంకాలు విధించాలని, అమెరికా నుండి వ్యవసాయం, పాల ఉత్పత్తులు సహా వస్తువుల దిగుమతిపై సుంకాన్ని తగ్గించాలని అమెరికా అధ్యక్షులు బెదిరించడంపై నరేంద్ర మోడీ ప్రభుత్వం సానుకూల వైఖరిని ఎస్‌కెఎం తీవ్రంగా ఖండించింది. యూరప్‌లో కూడా, ప్రజల్లో బలమైన అమెరికన్ వ్యతిరేక భావన పెరుగుతుందని, భారత మార్కెట్‌ను అమెరికా ఉత్పత్తులకు తెరిచే ప్రయత్నాలకు ఎస్‌కెఎం గట్టిగా స్పందిస్తుందని తెలిపింది. ఇది దిగుమతుల వరద ద్వారాలను తెరుస్తుందని, ఇది భారత వ్యవసాయాన్ని నాశనం చేస్తోందని పేర్కొంది. తద్వారా రైతులు, చిన్న ఉత్పత్తిదారులు, మొత్తం శ్రామిక ప్రజల ప్రయోజనాలకు హాని కలిగిస్తుందని తెలిపింది.

ఎంఎస్‌పి, రుణ మాఫీపై రైతుల పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం నిరాకరించడం, వ్యవసాయ మార్కెటింగ్‌పై జాతీయ విధాన చట్రాన్ని ప్రోత్సహించడంతో కొత్త దాడిని ఎస్‌కెఎం తీవ్రంగా ఖండించింది. పంజాబ్‌లో ఎస్‌కెఎం ఉద్యమంపై ఆప్ ప్రభుత్వం అణచివేత అనేది, ఉద్యమాన్ని అణచివేయడానికి, ఈ న్యాయమైన డిమాండ్లను తిరస్కరించడానికి రైతులపై జరిగిన దాడి అని ఎస్‌కెఎం భావిస్తోందని స్పష్టం చేసింది.

ఎస్‌కెఎం ఇతర రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, ఉపాధి కార్మిక సంఘాలతో వన్-టు-వన్ ప్రయత్నాలను కొనసాగించాలని ఎస్‌కెఎం నిర్ణయించింది. కార్మిక కోడ్‌లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికుల సార్వత్రిక సమ్మెను నిర్వహించాలన్న కేంద్ర కార్మిక సంఘాల పిలుపునకు ఎస్‌కెఎం సంఘీభావం, మద్దతును అందిస్తుందని పేర్కొంది. ఎస్‌కెఎం వీలైనంత త్వరగా కేంద్ర కార్మిక సంఘాలతో సమావేశమై, ఎస్‌కెఎం పిలుపు మేరకు రైతులను భారీగా క్షేత్రస్థాయిలో సమీకరించడంతో రైతుల మద్దతును అందిస్తామని తెలిపింది.

మలాడ్ వద్ద మత ఘర్షణలు

- ఐదుగురికి గాయాలు

ముంబయి : మహారాష్ట్ర రాజధాని ముంబయిలోని మలాడ్ ఈస్ట్ ప్రాంతంలో ఆదివారం సాయంత్రం మత ఘర్షణలు చెలరేగాయి. రాణిసతి మార్గ్‌లోని నూరానీ మసీదు సమీపంలో ఒక మతానికి చెందిన వ్యక్తులు నిర్వహిస్తున్న ఊరేగింపులోని మరొక మతానికి చెందిన వ్యక్తులు చొరబడి 'జై శ్రీరామ్' అనే నినాదాలు చేయడంతో ఈ ఘర్షణ ప్రారంభమైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘర్షణల్లో ఐదుగురికి గాయాలైనట్లు చెప్పారు. రాజ్‌కుమార్ చౌబె అనే వ్యక్తి ఫిర్యాదుతో 'మతపరమైన భావాలను రెచ్చగొట్టినందుకు 8 నుంచి 10 మంది గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు' పోలీసులు తెలిపారు. ఇందులో ఒకర్ని అరెస్టు చేసినట్లు చెప్పారు. నిందితులపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్ 352 (ఉద్దేశపూర్వకంగా శాంతికి భంగం కలిగించడం), 118 (1) (ప్రమాదకరమైన ఆయుధాలతో గాయపరచడం), 115 (2) (ఉద్దేశపూర్వకంగా గాయపరచడం), 190 (చట్టవిరుద్ధమైన సమావేశం)తో పాటు ఇతర సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

రాఫాను మొత్తంగా ఖాళీ చేయండి

- ఇజ్రాయిల్ మిలటరీ ఆదేశాలు
- 48గంటల్లో 80మంది పాలస్తీనియన్ల మృతి

గాజా : అంతర్జాతీయ సమాజాన్ని ధిక్కరించి, కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దాడుల్లో గత 48గంటల్లో 80మంది పాలస్తీనియన్లు మరణించారు. ఖాన్ యూనిస్ నగరంలో, ఆ చుట్టుపక్కల జరిగిన దాడుల్లో ఇద్దరు చిన్నారులతో సహా తొమ్మిదిమంది మరణించారు. తూర్పు జాబాలియా ప్రాంతాలపై జరిపిన దాడిలో మరో ముగ్గురు చనిపోయారు. నబ్లస్, నూర్ షామ్స్, హుసాన్ సహా ఆక్రమిత వెస్ట్ బ్యాంక్ వ్యాప్తంగా బలగాలు దాడులు జరిపాయి. మరోవైపు పాలస్తీనా రెడ్ క్రీసెంట్ సొసైటీ (పిఆర్‌సిఎస్) 15మంది ఎమర్జెన్సీ కార్మికుల మృతదేహాలను స్వాధీనం చేసుకుంది. రఫాకు సమీపంలో ఇజ్రాయిల్ బలగాలు సహాయక సిబ్బందిని హత్య చేసి, వారి అంబులెన్సులను ధ్వంసం చేసింది. గోధుమపిండి, ఇతర సరఫరాలు కొరవడడంతో గాజాలో బేకరీలేవీ మంగళవారం నుండి పనిచేయడంపై అనుమానాలు నెలకొన్నాయి. కాల్పుల విరమణ తుది దశకు చేరాలంటే ముందుగా హమాస్ తన వద్ద వున్న ఆయుధాలన్నింటినీ అప్పగించాలని, తన నేతలందరినీ ప్రవాసానికి పంపివేయాలని, గాజా భద్రతను ఇజ్రాయిల్‌కు అప్పగించాలని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు స్పష్టం చేశారు. ఆదివారం నెతన్యాహు మరోసారి గాజాపై తమ ప్రణాళికలను ప్రకటించారు. ట్రంప్ చేసిన ప్రతిపాదనలను అమలు చేస్తామన్నారు. ఈ ప్రతిపాదనను హమాస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.

మావుసికి తరలివెళ్తున్న ప్రజలు

రఫాను మొత్తంగా అలాగే ఆ సమీప ప్రాంతాలన్నింటినీ ఖాళీ చేసేయాల్సిందిగా ఇజ్రాయిల్ మిలటరీ ఆదేశాలు జారీ చేసింది. దీంతో అందివచ్చిన వాహనాలను పట్టుకుని పిల్లా పాపలతో మావుసికి ప్రజలు తరలి వెళ్లడం కనిపిస్తోంది. ఇజ్రాయిల్ ఆదేశాలను, దాడులను గాజా హోం శాఖ తీవ్రంగా ఖండించింది.

దాల్మియా సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం పెంపు

న్యూఢిల్లీ : ప్రముఖ సిమెంట్ కంపెనీల్లో ఒక్కటైన దాల్మియా భారత్ లిమిటెడ్ గడిచిన 2024-25 ఆర్థిక సంవత్సరంలో 49.50 మిలియన్ టన్నుల సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించినట్లు వెల్లడించింది. బీహార్‌లోని రోహతాస్ సిమెంట్ వర్క్స్ ప్లాంట్‌లో అదనంగా 0.5 మిలియన్ టన్నుల వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించడం ద్వారా ఈ లక్ష్యాన్ని చేరుకున్నట్లు వెల్లడించింది. బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశాలో తయారీ యూనిట్లను కలిగి ఉంది. దేశంలోని మొత్తం సిమెంట్ ఉత్పత్తిలో దాల్మియా సిమెంట్ నాలుగో స్థానంలో ఉంది.

మయన్మార్ భూకంప మృతులు 2056

- నమాజ్ చేస్తూ 700మందికిపైగా ముస్లిముల మృతి
- మరో 270మంది గల్లంతు
- వారం రోజులు సంతాపదినాలు ప్రకటించిన ప్రభుత్వం

మాండలే : పలు మృత దేహాలను శిధిలాల నుండి వెలికితీయడంతో ఇప్పటివరకు మయన్మార్ భూకంప మృతుల సంఖ్య 2056కి చేరిందని ఆ దేశ సైనిక ప్రభుత్వం ప్రకటించింది. ఇక శిధిలాల్లో చిక్కుకున్నవారు జీవించి వుండే అవకాశాలు లేవని భావిస్తున్నారు. 270మందికి పైగా గల్లంతయ్యారని, 3,900 మంది వరకు గాయపడ్డారని ప్రభుత్వ ప్రతినిధి మేజర్ జనరల్ జా మిన్ మీడియాకు తెలిపారు.

దేశాన్ని అతలాకుతలం చేసిన భూకంపం భారీ నష్టాన్ని కలిగించిన నేపథ్యంలో వారం రోజులు సంతాప దినాలను మయన్మార్ సోమవారం ప్రకటించింది. ఏప్రిల్ 6వ తేదీ వరకు జాతీయ పతాకాలను అవనతం చేస్తారని జుంటా ఒక ప్రకటనలో తెలిపింది. పరిస్థితులు చాలా దయనీయంగా వున్నాయని మాండలేలోని ఒక మసీదు చీఫ్ అడ్మినిస్ట్రేటర్ వ్యాఖ్యానించారు. ప్రకంపనలు కొనసాగుతుండడంతో ప్రజలు వరుసగా మూడో రోజూ వీధుల్లోనే మకాం వేశారు. బ్యాంకాక్‌లో మృతుల సంఖ్య 19కి పెరిగింది. మయన్మార్‌లో కమ్యూనికేషన్ వ్యవస్థ చాలా వరకు తెగిపోవడంతో పూర్తి సమాచారం అందడం లేదని భావిస్తున్నారు. వెయ్యి పడకల ఆస్పత్రి కూలిపోవడంతో వెలుపలనే ఆస్పత్రిని ఏర్పాటు చేసి వందలాదిమంది రోగులకు చికిత్సనందిస్తున్నారు.

80 లక్షల డాలర్లు అవసరం : డబ్ల్యుహెచ్ఒ

వచ్చే నెల రోజుల్లో అంటు వ్యాధులు చెలరేగకుండా నివారించేందుకు, ప్రాణాలను కాపాడే అత్యవసర సాయంగా తక్షణమే 80 లక్షల డాలర్లు కావాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. బాధితులకు సాయమందించేందుకు 10కోట్ల డాలర్లకు పైగా మొత్తాలను సమకూర్చుకోవాల్సి వుందని అంతర్జాతీయ రెడ్ క్రాస్ సమాఖ్య, రెడ్ క్రీసెంట్ సొసైటీ పిలుపునిచ్చాయి.

ప్రార్ధనలు చేస్తూనే....

మయన్మార్ భూకంపంలో 700మందికి పైగా ముస్లిములు మృత్యువాత పడ్డారని మయన్మార్ ముస్లిం సంస్థ సోమవారం ప్రకటించింది. రంజాన్ మాసంలో శుక్రవారం ప్రార్ధనలు చేసే సమయం కావడంతో వీరందరూ ప్రార్ధనలు చేస్తూనే భూ సమాధి అయ్యారని తెలిపింది. మసీదుల్లో చనిపోయిన ఈ 700మందీ ప్రభుత్వం ప్రకటించిన 2056మంది జాబితాలో వున్నారా? లేదా? అనే విషయం వెంటనే తెలియరాలేదు.

దాదాపు 60 మసీదులు పూర్తిగా నాశనం కావడమో లేదా కూలిపోవడమో జరిగింది. భూకంపం సమయంలో పలు మసీదులు కూలిపోతున్న వీడియోలు వైరల్ అవుతున్నాయి. చాలావరకు మసీదులన్నీ బాగా పాతబడిన భవనాలేనని, అందువల్ల భూకంప ధాటికి తట్టుకోలేక పోయాయని ముస్లిం ఆర్గనైజేషన్ స్ప్రింగ్ రివల్యూషన్ మయన్మార్ ముస్లిం నెట్‌వర్క్‌కి చెందిన స్టీరింగ్ కమిటీ సభ్యుడు తున్ కియా చెప్పారు.

శిథిలాల నుండి సజీవంగా గర్భవతి..!

మూడు రోజుల అనంతరం సహాయక సిబ్బంది ఓ గర్భిణిని సజీవంగా శిథిలాల కింది నుంచి బయటకు తెచ్చారు. మాండలేలోని గ్రేట్‌వాల్ హోటల్ శిథిలాల నుంచి ఆమెను బయటకు తీసినట్లు అధికారులు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. మహిళను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారు సజీవంగా ఉండొచ్చనే ఆశతో అనేకమంది ఉత్త చేతులతోనే శిథిలాలను తొలగిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. శిథిలాలను పూర్తిగా తొలగించడానికి కనీసం రెండు నెలల సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే మృతదేహాలు దుర్గంధం వెదజల్లుతున్నాయి. ఎన్నో ఇబ్బందుల మధ్య సహాయకచర్యలు కొనసాగుతున్నాయి.. శిథిలాల కింద చిక్కుకుపోయినవారిని రక్షించడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి.

దాడే జరిగితే ఎదురుదెబ్బ తప్పదు

- అమెరికా బెదిరింపులను తిప్పికొట్టిన ఇరాన్ సుప్రీం నేత ఖమేనీ

దుబాయ్ : అమెరికాతో కొత్త అణు ఒప్పందాన్ని ఇరాన్ కుదుర్చుకోకపోతే బాంబు దాడులు తప్పవంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన హెచ్చరికను ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ఆలీ ఖమేని సోమవారం తోసిపుచ్చారు. ఆ హెచ్చరికలకు అనుగుణంగా అమెరికా స్పందిస్తే దానికి పెద్ద ఎదురుదెబ్బ తప్పదని స్పష్టం చేశారు. మార్చి ప్రారంభంలో ఇరాన్ నాయకత్వానికి ఈ విషయమై ట్రంప్ ఒక లేఖ రాశారు. చర్చలకు రావాల్సిందిగా ఆహ్వానించారు. తన ఆఫర్‌ను అంగీకరించకపోతే బాంబు దాడి తప్పదని ఆదివారం మరోసారి ట్రంప్ హెచ్చరించారు. ఈ అంశంపై నిర్ణయం తీసుకోవడానికి టెహరాన్‌కు రెండు మాసాల గడువు ఇస్తున్నామని చెప్పారు. "అమెరికా, ఇజ్రాయిల్‌ల నుండి శతృత్వం ఎప్పుడూ పొంచి వుంటూనే వుంటుంది. మాపై దాడి చేస్తామని వారు బెదిరిస్తున్నారు. కానీ అది జరిగేందుకు అవకాశం లేదనుకుంటున్నాం. ఒకవేళ వారు ఏదైనా దాడికి దిగినట్లైతే కచ్చితంగా బలమైన ఎదురు దెబ్బను వారు ఎదుర్కోనాల్సి వుంటుంది." అని ఖమేనీ వ్యాఖ్యానించారు. గతంలో మాదిరిగా దేశం లోపలే దేశద్రోహానికి పాల్పడాలని వారు ఆలోచిస్తే ఇరాన్ ప్రజలు వారిని ఎదుర్కొంటారని అన్నారు. అమెరికాతో ప్రత్యక్ష చర్చలు ఇరాన్ జరపబోదని, ఖమేనీ ఉత్తర్వుల మేరకు పరోక్షంగా చర్చలు జరపడానికి సుముఖంగా వున్నామని గత వారం ఇరాన్ స్పందించింది.

ప్రొవైడర్లతో మాట్లాడుతున్న పెమ్మసాని చంద్రశేఖర్

బిఎస్ఎన్ఎల్‌లో అంతరాయాలను తగ్గిస్తాం

- కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయమంత్రి పెమ్మసాని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బిఎస్ఎన్ఎల్ సేవలకు సంబంధించి తరచూ తలెత్తుతున్న అంతరాయాలను, ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించి టెలికం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్లకు సమస్య లేకుండా పరిష్కరిస్తామని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ హామీ ఇచ్చారు. ఇంటర్నెట్ (బ్యాండ్ విత్) సమస్యలు, ప్రసారాల అంతరాయాలు, బిల్ పేమెంట్లు తదితర అంశాలపై నిత్యం తలెత్తుతున్న సమస్యలపై బిఎస్ఎన్ఎల్ టెలికాం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్లు సోమవారం కేంద్ర మంత్రిని కలిసి తమ సమస్యను వివరించారు. సిగ్నల్స్‌లో అంతరాయలను తగ్గించాలని కోరారు. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి, పనిచేస్తున్న ఆపరేటర్లను కాదని, కొత్తగా ఆపరేటర్లను ఏర్పాటు చేసిన గుంటూరు జిల్లా ఉన్నతాధికారిపై ఈ సందర్భంగా ఆపరేటర్లు ఫిర్యాదు చేశారు. సజావుగా పనిచేసే ఆపరేటర్లను ఇబ్బంది పెడితే ఊరుకోబోమని, న్యాయబద్ధంగా వాళ్లకు అందించాల్సిన సౌకర్యాలను వెంటనే ఏర్పాటు చేయాలని, బిల్లుల చెల్లింపు విషయంలో పారదర్శకంగా ఉండాలని బిఎస్ఎన్ఎల్ సిజిఎం శేషాచలానికి ఫోన్‌లో పెమ్మసాని సూచించారు. అలాగే క్షేత్రస్థాయిలో మోనిటరింగ్ సిస్టమ్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, ఎక్కడ తప్పు జరుగుతుందో వెంటనే తనకు సమాచారమివ్వాలని, ఆపరేటర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. టిప్‌స్టేట్ ప్రెసిడెంట్ సోమశేఖర్, జనరల్ సెక్రటరీ సి.హెచ్ ప్రవీణ్, ట్రెజరర్ వై.వి రావు తదితరులు పాల్గొన్నారు.

జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ వద్దంటూ ప్రత్యేక అసెంబ్లీ జరపాలి

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ హాజరుకాలేదని, జగన్ లేఖ రాసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. బిజెపి తీసుకుంటున్న నిర్ణయాల వల్ల ప్రాంతీయ పార్టీల మనుగడ లేకుండా పోతుందని, దీన్ని రాష్ట్రంలో పార్టీలు గుర్తించాలని సూచించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డీలిమిటేషన్ అంశంపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి జనాభా ప్రతిపదికన పెంచాలన్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. అలాగే అని పార్టీలు, ప్రజా సంఘాలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని, అలా చేయనిపక్షంలో ఆత్మగౌరవం దెబ్బతింటుందని అన్నారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ కేంద్రం దక్షిణాది రాష్ట్రాల పట్ల సరైన వైఖరి అనుసరించడం లేదని తెలిపారు. అక్కడి ఆదాయాన్ని తీసుకెళ్లి ఉత్తరాది రాష్ట్రాలకు పెడుతోందని, ఇది తీవ్ర నష్టం కలిగిస్తోందని అన్నారు. గతంలో ఇందిరాగాంధీ, వాజ్‌పేయి కూడా ప్రస్తుత పద్ధతిలోనే సీట్ల సంఖ్య ఉండాలని పార్లమెంటులో చట్టం చేశారని, అదే పద్ధతిలో ఉండేలా ప్రస్తుతం కూడా పార్లమెంటులో చట్టం చేయాలని అన్నారు. దీనిపై అన్ని పార్టీలతో చర్చించి ఒక నిర్ణయానికి రావాలని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లోనే సీట్ల సంఖ్యను పెంచడం లేదని, ఇక్కడ ఎందుకు కేంద్రం ఏకపక్షంగా చేస్తుందో అర్థం కావడం లేదని అన్నారు. డీలిమిటేషన్‌పై బిజెపి నాయకులు చెబుతున్న వివరాలు సరికాదని పేర్కొన్నారు. ఈ ప్రాంతం దేశ ప్రయోజనాల కోసం జనసంఖ్యను తగ్గించిందని, దాన్ని సాకుగా చూపి కేంద్రం సీట్ల సంఖ్యను తగ్గించడం అంటే తీవ్ర అన్యాయం చేయడం తప్ప మరొకటి కాదని అన్నారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ మాట్లడుతూ ఫ్యూడల్ అవశేషాలున్న రాష్ట్రాల్లో బిజెపి తన పట్టును పెంచుకునేందుకు అక్కడ సీట్లను పెంచుకుంటోందని తెలిపారు. దీనిపై మన రాష్ట్రంలో ఉన్న అధికార, ప్రతిపక్ష పార్టీలు కనీసం చర్చ కూడా చేయడం లేదని పేర్కొన్నారు. బిజెపి ఏమి చెబితే దానికి పూర్తి మద్దతు ఇస్తోందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ మీడియా విభాగం అధ్యక్షులు ఎన్.తులసీరెడ్డి మాట్లాడుతూ సీట్ల పెంపునకు మహిళా రిజర్వేషన్‌కు ముడిపెడుతున్నారని దీనిపై స్పష్టత ఇవ్వాలని అన్నారు. ఇప్పుడు చెబుతున్న పద్ధతుల్లో సీట్ల పెరుగుదల ఉంటే దేశ సమగ్రతకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. సామాజికవేత్త డాక్టర్ వసుంధర మాట్లాడుతూ బిజెపి అడుగులకు మడుగులొత్తే పార్టీలు రాష్ట్రంలో ఉన్నంతకాలం న్యాయం జరగదని, పైగా తీవ్రంగా నష్టపోతామని విమర్శించారు. ఇప్పటికే యూనివర్సిటీ విసిల నియామకం కేంద్రం చేతుల్లోకి తీసుకుందని అన్నారు. ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో అసలు పార్టీలు ఉన్నాయా బిజెపి నాయకత్వం పాలిస్తోందా అన్న అనుమానం వస్తోందని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ సీట్ల పెంపు విషయంలో బిజెపి అనుసరిస్తున్న విధానం ఒక ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేసేదిగా ఉందని అన్నారు. ఏ మాత్రం ప్రజాస్వామ్య పద్ధతులు పాటించడం లేదనీ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జరిగే సమావేశానికి రాష్ట్రం నుండి టిడిపి, జనసేన, వైసిపి నాయకులు హాజరు కావాలని తీర్మానం ప్రవేశపెట్టారు. అలాగే ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని అన్ని జిల్లా కేంద్రాల్లోనూ దీనిపై చర్చాగోష్టులు, సదస్సులు నిర్వహించాలని, ప్రజాభిప్రాయం సేకరించాలని తీర్మానం ప్రవేశపెట్టారు. దీనికి రౌండ్‌టేబుల్ సమావేశం ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబూరావు తదితరులు పాల్గొన్నారు. పిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్, నాయకులు అప్పన్న అభ్యుదయ గీతాలు ఆలపించారు.

భగ్గుమన్న భూ వివాదం

- కత్తులు, గొడ్డళ్లతో పరస్పరం దాడులు
- ఒకరు మృతి, ఐదుగురికి గాయాలు

ప్రజాశక్తి-బ్రహ్మంగారిమఠం

కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలో భూ వివాదం రాజుకుంది. ఒకరినొకరు కత్తులు, గొడ్డళ్లతో దాడులకు దిగారు. ఇరు గ్రూపులకు చెందిన ఐదు బైకులను తగులబెట్టారు. ఈ సంఘటనలో ఒకరు మృతి చెందగా, ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు..మండలంలోని సోమిరెడ్డిపల్లి పంచాయతీ, ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సర్వే నంబర్ల 159, 160లోని భూమి విషయమై సోమవారం దాయాదుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ముదిరెడ్డిపల్లి చెరువుకు సమీపంలో పొలం వద్ద ఇరు గ్రూపుల చెందిన వారు ఒకరినొకరు వాదోపవాదనలకు దిగి చివరకు ఘర్షణ పడ్డారు. వెంట తెచ్చుకున్న కత్తులు, గొడ్డళ్లతో పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ సంఘటనలో చెందిన పెసలనారాయణరెడ్డి (65) అనే వ్యక్తి అక్కడికక్కడే మరణించారు. ఒక గ్రూపునకు చెందిన పెసల జయరామిరెడ్డి, మల్లి కార్జునరెడ్డి, సాంబశివారెడ్డి, మరో గ్రూపునకు శివారెడ్డి, ఆదిలక్ష్మి తీవ్రంగా గాయపడ్డారు. ఇరుగ్రూపులకు చెందిన ఐదు బైకులను దగ్ధం చేశారు. గాయపడిన వారు పొలంలో స్పృహ లేకుండా పడి ఉండడంతో స్థానికులు చూసి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని క్షతగ్రాతులను, మృతదేహాన్ని ప్రొద్దుటూరు ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మేధోమథనానికి రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

మొదటిసారి కాదు. ఇక్కడి ప్రజానీకానికి చారిత్రాత్మకంగానే ఆ వారసత్వం ఉంది. ప్రస్తుత 24వ మహాసభ జరుగుతున్న తముక్కం గ్రౌండ్‌లోనే అవిభక్త కమ్యూనిస్టు పార్టీ 3వ మహాసభ జరిగింది. ఆ తరువాత 1972లో సిపిఎం 9వ మహాసభకూ ఈ నగరం ఆతిథ్యం ఇచ్చింది. ఇప్పుడు 24వ మహాసభను విజయవంతం చేయడానికి ఆ మహాసభల స్ఫూర్తితో నగర ప్రజానీకం సిద్ధమౌతున్నారు.

వెయ్యిమందితో స్వాగత కమిటీ

మహాసభ నిర్వహణను ఆహ్వానకమిటీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రతి డెలిగేట్‌పైన ప్రత్యేక దృష్టి సారించేలా ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో భాగంగా వెయ్యిమందికి పైగా కామ్రేడ్‌లతో స్వాగత కమిటీని ఏర్పాటు చేశారు. వీరు మహాసభ సజావుగా సాగేలా, ఆ ప్రాంగణంలో చేయవలసిన ఏర్పాట్లపై దృష్టి సారించనున్నారు. ప్రతినిధులకు అవసరమైన వసతి, ఆహారం, రవాణా ఇతర సౌకర్యాల కోసం మరో 20కిపైగా ఉపకమిటీలు ఏర్పాటు చేశారు. ప్రతినిధుల రాక ప్రారంభం కావడంతో వీరి పని సోమవారం నుండే ప్రారంభమైంది. మహాసభకు ఒకవైపు విస్తృత ఏర్పాట్లు చేస్తూనే మరోవైపు మహాసభ ముగింపు సందర్భంగా నిర్వహించే భారీ ర్యాలీ, బహిరంగసభల కోసం జోరుగా కసరత్తు సాగుతోంది. 25 వేల మంది రెడ్‌షర్టు వలంటీర్లు ఎర్రజెండాలు చేతపట్టి మహాసభ ముగింపు సందర్భంగా ఆరో తేదీన కదం తొక్కనున్నారు.

రబీ సాగుకు నీటి ఎద్దడి

(మొదటి పేజీ తరువాయి)

నీరు అవసరం. ఈ ఏడాది 84 టిఎంసిలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

సాగు నీటి కోసం ఆందోళనలు

కాటన్ బ్యారేజీ ఎగువన ఇసుక మేటలు, మట్టి దిబ్బలు, చెత్తా చెదారం తొలగించాల్సి ఉంది. రబీలో డ్రెడ్జింగ్ పనులు ఎక్కడా జరగలేదు. దీంతో, నీటిమట్టం ఎక్కువగా కనిపిస్తోందని, పూడికలు తొలగిస్తే ఇప్పుడున్న రీడింగ్ కంటే నీటిమట్టం తగ్గుతుందని రైతులు చెబుతున్నారు. సెంట్రల్ డెల్టా పరిధిలో తాళ్లరేవు, కాజులూరు మండలాల్లో రెండు వేల ఎకరాలకుపైగా శివారు భూములు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయి. సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు గత నెలలో కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం, ఉప్పలగుప్తం మండలాల్లో పర్యటించారు. ఈ సమయంలో పలువురు రైతులు సిపిఎం బృందం వద్ద సాగునీటి కొరతపై ఏకరువు పెట్టారు. అమలాపురం రూరల్ తాండవపల్లిలో సాగునీరందక ఎండిపోయిన వరి చేలను చూపించారు. సిపిఎం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో తాళ్లరేవులో ధర్నా నిర్వహించారు. అధికారులు స్పందించి మోటార్లతో నీటిని తోడి పొలాలకు అందించారు. కాకినాడ జిల్లాలో సెంట్రల్ డెల్టా పరిధిలో సుమారు ఐదు వేల ఎకరాల్లో, ఏలేరు, పుష్కర కాలువల శివారు భూముల్లో మరో ఆరు వేల ఎకరాలకుపైగా సాగునీటి ఎద్దడి నెలకొంది. యానాం తదితర ప్రాంతాల్లోనూ సాగు నీటి కోసం రైతులు రోడ్డెక్కారు. రాస్తారోకోలు, ధర్నాలు చేశారు.

రబీలో తగ్గుతూ వస్తున్న సాగు

ఉమ్మడి గోదావరి జిల్లాల పరిధిలోని గోదావరి డెల్టాలో గతంలో 10.13 లక్షల ఎకరాల్లో రబీలో వరి సాగయ్యేది. కాలువల ఆధునికీకరణ లేకపోవడం, కొన్నిచోట్ల కాలువల్లోని నీటిని రొయ్యల చెరువులకు అక్రమంగా మళ్లించడం, కాలువల్లో పూడికలు తీయకపోవడంతో సాగు విస్తీర్ణం క్రమంగా తగ్గిపోతూ వచ్చింది. ప్రస్తుతం 8.96 లక్షల ఎకరాల్లోనే సాగు చేస్తున్నారు. దాదాపుగా రెండు లక్షల ఎకరాల్లో సాగు తగ్గిపోయింది.

ఏటా ఇబ్బందులే

రబీ సాగుకు ఏటా నీటి ఇబ్బందులు తప్పట్లేదు. నేను పదెకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాను. ఎకరాకు ఇప్పటికే రూ.30 వేల వరకూ పెట్టుబడి పెట్టాను. ప్రస్తుతం వరి పంట పొట్టపోసుకునే దశలో ఉంది. ఈ దశలో తడులు కీలకం. నీటి కొరత ఉంటుందని ముందే చెబితే సాగు చేపట్టేవారం కాదు.

- ఎ.రామారావు రైతు, పి.గన్నవరం

నీటి సరఫరాకు ఇబ్బంది లేదు

గోదావరి డెల్టాలో సాగు నీటి సరఫరాకు ఈ ఏడాది ఎటువంటి ఇబ్బందీ లేదు. కాటన్ బ్యారేజీ వద్ద ఫుల్ రిజర్వాయర్ లెవెల్ 2.93 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 2.96 టిఎంసిలు ఉన్నాయి. వంతుల వారీ విధానంలో నీటి విడుదల వల్ల అక్కడక్కడా కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. క్షేత్ర స్థాయి అధికారులు వాటిని అక్కడిక్కడే పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నారు.

-కాశీ విశ్వేశ్వరరావు, హెడ్ వర్క్స్ ఇఇ

మీకోసం

మొక్కజొన్న పొత్తులను ఉడికించే నీటితో కొద్దిగా పంచదార వేస్తే చాలా రుచిగా ఉంటాయి.

జీవన సౌరభం

మన స్థాయిని పెంచేది మన ప్రవర్తన తప్ప ఎదుటి వారి పొగడ్త కాదు.

నీటిని వృధా చేయకండి

హాయ్ ఫ్రెండ్స్, నా పేరు జాహ్నవి శ్రీ. నీటి ఆవశ్యకత గురించి నీరే మాట్లాడితే ఎలా ఉంటుందో ఓ చిన్న ప్రయత్నం చేశాను. చూడండి.

నా ప్రియమైన మానవులకు నమస్కారం..
నేనే నీరు..

అనేక చెరువులు, నదులు, సముద్రం మొదలైనవి నా వల్ల నిండిపోతాయి. ప్రతిసారీ నేను జీవులకు ప్రాణధార కావాలని ఆశిస్తుంటాను. కానీ ఇప్పుడు, మానవులు నన్ను నిరాశాజనకంగా, మురికిగా, దు:ఖంగా మారుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో నాకు తెలియడం లేదు? నాకు అర్థం కాని విషయమేమంటే.. నేను మీకు ప్రాణం ఇస్తున్నప్పుడు, మీరు నన్ను గౌరవించాలి, కృతజ్ఞతతో గౌరవంగా మెలగాలి. ఇంకా మీరందరూ నన్ను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలి. ఎందుకంటే మీరందరూ నాపై ఆధారపడి ఉన్నారు.

కానీ దానికి బదులు, మీరందరూ నాలో అనేక రసాయనాలు, ప్లాస్టిక్ వస్తువులను కలిపేస్తున్నారు. నేను మీ కోసం బయలు దేరుతుంటే, మీరు నన్ను నాశనం చేస్తున్నారు. నాకు ఎటువంటి విలువను ఇవ్వడం లేదు. నేను మీతో లేకుంటే ఏమి జరుగుతుందో ఒకసారి ఆలోచించండి? మొత్తం ప్రపంచంలోని మానవులు సమస్యలను ఎదుర్కోవాలి.

కాబట్టి, నా ప్రియమైన మానవులారా, నీటిని వృధా చేయకండి, ఇప్పటికైనా మేల్కొనండి.. అలాకాక పాత పద్ధతినే ఇంకా కొనసాగిస్తే.. ఈ ప్రపంచం నీరు లేక నాశనమైపోతుంది. ఇకనైనా జాగ్రత్తపడండి. నీటిని వృధా చేయకండి.

-బి.జాహ్నవిశ్రీ,
8వ తరగతి,
కేంద్రీయ విద్యాలయం,
రాజమండ్రి,
70325 10353.



అంకెలు కలపండి

పిల్లలూ, కింద ఇచ్చిన అంకెలను వరుసగా కలిపి చూడండి.

నేను గీసిన బొమ్మ

కొల్లి నక్షత్ర,
2వ తరగతి,
హెల్విటియా స్కూలు, ఐటిసి,
గుంటూరు.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆట ఏదైనా గెలిచి తీరాల్సిందే...!

"కొడితే కొట్టాలిరా సిక్స్ కొట్టాలి.
ఆడితే ఆడాలిరా రఫ్ఫాడాలి..
పోటీ ఉన్నా గానీ గెలుపొంది తీరాలి
చరిత్రలో నీకూ ఒక పేజీ ఉండాలి"

అంటూ సాగే పాట 'ఠాగూర్' సినిమాలోనిది. చంద్రబోస్ సాహిత్యానికి ప్రతిరూపంగా అనూష క్రీడాప్రస్థానం కొనసాగుతోంది. చిన్నప్పటి నుంచే ఆటలపై ఆసక్తి పెంచుకున్న ఆమె ఆ తర్వాత టెన్నిస్ క్రీడాకారిణిగా గుర్తింపు పొందారు. ఆ తర్వాత సాఫ్ట్ టెన్నిస్ క్రీడాకారిణిగా అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ అందరినోటా శభాష్ అని పిలిపించుకుంటున్నారు. రాష్ట్రస్థాయిలో వ్యక్తిగతంగా మూడు, బృంద పోటీల్లో నాలుగు బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు.

విజయవాడకు చెందిన నెలకుదుటి శంకరరావు, నిర్మల దంపతులకు కుమార్తె అనూష 2002 ఏప్రిల్ 15న జన్మించారు. తండ్రి వ్యాపారి కాగా తల్లి గృహిణి. చిన్నప్పటి నుంచి ఆటలంటే బాగా ఇష్టం కావటంతో తల్లిదండ్రులు ప్రోత్సహించారు. అథ్లెటిక్స్, రన్నింగ్, టెన్నిస్, క్రికెట్, వాలీబాల్ వంటి ఆటల్లో బాగా ముందుండేవారు. పదో తరగతి వరకూ కెసిపి సిద్ధార్థ ఆదర్శ రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూలులోనూ, ఇంటర్ శారద జూనియర్ కళాశాలలోనూ, బిఏ డిగ్రీని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో పూర్తిచేశారు. ప్రస్తుతం పిబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఎంబిఎ మొదటి సంవత్సరం చదువుతున్నారు. ఓవైపు చదువులో మంచి ఉత్తీర్ణత సాధిస్తూనే సాఫ్ట్‌టెన్నిస్‌లో రాష్ట్ర, జాతీయస్థాయిలో సింగిల్స్, డబుల్స్, మిక్సిడ్ డబుల్స్‌లో అనేక పతకాలు సాధించింది.

బరిలోకి దిగితే మెరుపు వేగమే...

సాఫ్ట్‌గా ఉండే బంతిని నేర్పుగా కొడుతూ ఆటలో ఉత్సాహాన్ని ఉరకలెత్తిస్తారు. రాకెట్ వేగంతో బంతిని ప్రత్యర్థుల కోర్టులోకి నెట్టి పాయింట్లను ఒడిసి పట్టడంలో ఆమె దిట్ట. ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ (శాప్), ఎపి సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ తోడ్పాటు, తల్లిదండ్రుల ప్రోత్సాహం, చదివిన ప్రతిచోటా ఆయా విద్యాసంస్థల సహకారం తోడవ్వటంతో ఈ క్రీడలో అనూష రాణిస్తున్నారు.

ఎపి సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రోత్సాహం

టెన్నిస్‌తోపాటుగా సాఫ్ట్ టెన్నిస్‌లో అనూష ప్రతిభను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రతినిధులు ఆమెకు మరింత నైపుణ్యమైన శిక్షణను అందించటంతో దానిలో నిపుణత సాధించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2002 నుంచి సాఫ్ట్ టెన్నిస్‌పై ఆసక్తి పెరిగింది.

రాష్ట్ర విభజన అనంతరం 2018లో విజయవాడ కేంద్రంగా క్రీడాకారులను తయారుచేసేందుకు అసోసియేషన్ శిక్షణను ప్రారంభించింది. విజయవాడ కేంద్రంగా ప్రారంభమైన శిక్షణ అనూషకు ఎంతో ఉపయోగపడింది. ఇదే క్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలు కొనసాగుతూ వస్తుండటంతో ఎందరో క్రీడాకారులు సైతం వెలుగులోకి వచ్చారు. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర, జిల్లాస్థాయిలో సబ్‌జూనియర్, అండర్ 17, అండర్ 19 సీనియర్ విభాగాల్లో పోటీలు జరిగ్గా పాల్గొన్న అన్నింటా ఆమె విజయఢంకా మోగించారు.

ప్రోత్సహిస్తేనే గుర్తింపు

దేశంలోని ఉత్తరాది రాష్ట్రాల్లో సాఫ్ట్ టెన్నిస్ క్రీడకు విశేష ప్రాచుర్యం ఉంది. దక్షిణాది రాష్ట్రాల్లోనూ తమిళనాడు, కర్నాటక, కేరళలో ప్రోత్సాహాలు ఉండగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గతంలో అంతగా ప్రోత్సాహం లేదు. అప్పట్లో ఢిల్లీలోని అకాడమీ ద్వారా మెరుగైన శిక్షణ అందటంతో ఎక్కువమంది అక్కడికి వెళ్లేందుకు ఇష్టపడేవారు. అనూష కూడా అక్కడ శిక్షణ పొందారు. ఆంధ్రాలో శాప్ ద్వారా ప్రోత్సాహం అందుతోంది. రాష్ట్రప్రభుత్వం నగదు ప్రోత్సాహాలను అందించటంతో జాతీయస్థాయిలో అనూష పతకాలు సాధించటానికి కృషిచేస్తున్నారు. అయితే దేశ, విదేశాల్లో వివిధ పోటీల్లో పాల్గొటానికి ఆమె ఆర్థిక ఇబ్బందులు సైతం ఎదుర్కొంటున్నారు.

ఆసియా క్రీడల్లో తిరుగులేని విజయం

ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో ఈనెల 23 నుంచి 26వ తేదీ వరకూ జరిగిన ఒకటో ఏషియన్ సాఫ్ట్ టెన్నిస్ చాంఫియన్‌షిఫ్‌లో మహిళల విభాగంలో భారత జట్టు స్వర్ణపతకం సాధించింది. అనూష భారతజట్టు తరపున ప్రాతినిధ్యం వహించగా, టీమ్ విభాగంలో బంగారు, డబుల్స్, మిక్సిడ్ డబుల్స్‌లో కాంస్య పతకాలను సాధించారు. ఈనెల 16 నుంచి 22 వరకూ రెండో ఇండియా ఇంటర్నేషనల్ సాఫ్ట్ టెన్నిస్ టోర్నమెంట్‌లో అనూష భారత జట్టు తరపున ప్రాతినిధ్యం వహించారు. భారత మహిళా జట్టు కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. పతకాలు సాధించిన భారతజట్టుతో పాటుగా అనూషను ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ ఛైర్మన్ (శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు, ఎపి సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఛైర్మన్ దారం నవీన్‌కుమార్, అధ్యక్షులు వి.శ్రీనుబాబు, ప్రధాన కార్యదర్శి డి.దిలీప్‌కుమార్, కోశాధికారి బిల్లా నీరజ తదితరులు ఘనంగా సత్కరించారు.

ప్రపంచ చాంఫియన్ నా లక్ష్యం

సాఫ్ట్‌టెన్నిస్ క్రీడలో అత్యున్నతంగా భావించే ఏషియన్, వరల్డ్ చాంఫియన్‌షిఫ్‌లో పతకాలు సాధించటం ద్వారా భారతదేశ ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలన్నదే నా లక్ష్యం. ఆ దిశగా ప్రాక్టీస్ చేస్తూ కృషిచేస్తున్నా. శాప్, ఎపి సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ద్వారా అందిస్తున్న సహకారం ముదావహం. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రోత్సహిస్తే మరింతగా రాణిస్తా.

– నెలకుదుటి అనూష,
అంతర్జాతీయ క్రీడాకారిణి

అంతర్జాతీయ స్థాయిలో సాధించిన పతకాలు ఇవే...

- సెప్టెంబర్ 3 నుంచి 11 వరకూ 17వ వరల్డ్ సాఫ్ట్ టెన్నిస్ చాంఫియన్‌షిఫ్–2024 (కొరియా–అన్సెంగ్) ప్రాతినిధ్యం
- జులై 5 నుంచి 7వ తేదీ వరకూ 17వ పోలెండ్ కప్ (గ్రోడ్జిక్స్)–2024–వ్యక్తిగత సింగిల్స్, డబుల్స్, మిక్సిడ్ డబుల్స్‌లో బ్రౌంజ్ మెడల్
- అక్టోబర్ 3 నుంచి 8వ తేదీ వరకూ 19వ ఏషియన్ గేమ్స్ (చైనా–హ్యాంగ్జౌ)–2023–ఉమెన్ టీమ్ 5వ స్థానం
- ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 6 వరకూ సుంశాంగ్ ఓపెన్ ఇంటర్నేషనల్ సాఫ్ట్ టెన్నిస్ టోర్నమెంట్ (దక్షిణకొరియా) 2023–ప్రాతినిధ్యం
- నవంబర్ 24 నుంచి డిసెంబర్ 3 వరకూ ది కింగ్ కప్ ఇంపాక్ట్ స్పోర్ట్ వరల్డ్ టూర్ ఇంటర్నేషనల్ సాఫ్ట్ టెన్నిస్ చాంఫియన్‌షిఫ్ (థాయ్‌లాండ్–బ్యాంకాక్)–2022 : విండివిద్యువల్, విండివిద్యువల్ డబుల్‌లో బ్రౌంజ్, టీమ్ ఈవెంట్‌లో గోల్డ్
- ఆగస్టు 23 నుంచి 28 వరకూ ఐఎస్‌టిఎఫ్ వరల్డ్ టూర్ ఇంటర్నేషనల్ సాఫ్ట్ టెన్నిస్ చాంఫియన్‌షిప్–2022 (థాయ్‌లాండ్–పట్టయ)–విండువిద్యువల్ డబుల్స్, మిక్సిడ్ డబుల్స్, టీమ్ ఈవెంట్‌లో బ్రౌంజ్ మెడళ్లు
- ఆగస్టు 5 నుంచి 7 వరకూ పోలెండ్ కప్–ఇంటర్నేషనల్ సాఫ్ట్ టెన్నిస్ టోర్నమెంట్–2022 (పోలెండ్)– ప్రాతినిధ్యం

– ఆగస్టు 26 నుంచి 30 వరకూ మొదటి ఆషియన్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ చాంఫియన్‌షిప్ –2019 (ఫిలిఫ్పీన్స్)లో 13వ స్థానం

– యడవల్లి శ్రీనివాసరావు

వచ్చే సంక్రాంతికి చిరు-అనిల్ మూవీ

అనిల్ రావిపూడి–చిరంజీవి కాంబోలో తెరకెక్కబోతున్న సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో నిలవబోతోంది. ఈ ఏడాది సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం' పేరుతో బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టిన దర్శకుడు అనిల్ రావిపూడి వచ్చే ఏడాది కూడా ఇదే ఒరవడిని సృష్టించేందుకు సిద్ధమయ్యారు. ఆదివారంనాడు ఉగాది పండుగ సందర్భంగా రామానాయుడు స్టూడియోస్‌లో సినిమా షూటింగ్ పూజా కార్యక్రమాలు జరిగాయి. అల్లు అరవింద్ కెమెరా స్విచ్చాన్ చేయగా, కె.రాఘవేంద్రరావు గౌరవ దర్శకత్వం వహించి నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్ చిత్రబృందానికి స్క్రిప్ట్ అందించారు. చిరంజీవిపై వెంకటేష్ క్లాప్ కొట్టారు. చిరంజీవి నటిస్తున్న 157వ సినిమా ఇది. సాహూ గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంగీతం భీమ్స్ సిసిరోలియో. అశ్వనీదత్, విజయేంద్రప్రసాద్, కెఎస్ రామారావు, సురేష్‌బాబు, వశిష్ఠ, శ్రీకాంత్ ఓదెల, బాబీ, వంశీ పైడిపల్లి, నవీన్ యెర్నేని, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

'జగ్గారెడ్డి' సినిమా కార్యాలయం ప్రారంభం

'దర్శకుడు రామానుజం చూపించిన 'జగ్గారెడ్డి వార్ ఆఫ్ లవ్' పోస్టర్‌కు మొదట ఆకర్షితుడయ్యాను. ఆ తర్వాత ఆయన చెప్పిన కథ నాకు నచ్చింది. అందులో నా పాత్ర నాదే. ఎవరో రాసిన మాటలు, పాత్రలుగా నేను ఉండను. అంతా ఒరిజినల్. మీకు తెలిసిన జగ్గారెడ్డిని తెరమీద చూస్తారు. విద్యార్థి నాయకుడిగా మొదలైన నా ప్రయాణం రాష్ట్ర నాయకుడిగా వచ్చిందంటే అందులో చాలా మలుపులున్నాయి. కుట్రలు, కుతంత్రాలు, హత్యాప్రయత్నాలు దాటుకొని ఇంతవరకూ చేరిన నా ప్రయాణం ఈ కథలో కనబడుతుంది. సినిమా ఇండస్ట్రీలో కూడా నా ప్రయాణం మొదలైంది. దీనికి అడ్డాగా ఈ ఆఫీస్ ఉంటుంది. ఇది జగ్గారెడ్డి అడ్డా అనుకోండి' అని కథానాయకుడు జగ్గారెడ్డి అన్నారు. తెలంగాణా మాస్‌లీడర్ జగ్గారెడ్డి పేరుతో ఆయన కుమార్తె జయలక్ష్మీరెడ్డి, దర్శకుడు భరత్‌సాయిరెడ్డి ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా సినిమా కార్యాలయాన్ని ప్రారంభించారు. తనపేరుతో తీయబోయే సినిమాకు జగ్గారెడ్డి కథానాయకుడు. ఇప్పటికే ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మూవీ గ్లింప్స్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. దర్శకుడు వడ్డి రామానుజం, నిర్మాత జయలక్ష్మీరెడ్డి తదితరులు మాట్లాడారు. త్వరలోనే టెక్నీషన్స్, మిగతా నటీనటుల వివరాలు ప్రకటిస్తామన్నారు.

'ఆదిత్య 369' సీక్వెల్‌కు కథ సిద్ధం : బాలకృష్ణ

"ఆదిత్య 369' సినిమా సీక్వెల్‌కి కథ సిద్ధమైంది. పార్టు 2 సబ్జెక్టును ఒక రాత్రిలో ఫైనలైజ్ చేశాం. నేను, సింగీతం గారు మళ్లీ మాట్లాడుకోవాలి. ఇది ఫస్ట్ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్. రీ రిలీజ్ తర్వాత ఇండియన్ ఫిల్మ్ కమ్యూనిటీ అంతా ఈ సినిమా గురించి మాట్లాడుకుంటుంది. ఈ సినిమాలో ముఖ్యమైన శ్రీకృష్ణ దేవరాయలు పాత్రను నేను చేయటానికి కారకులైన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గారికి రుణపడివుంటా. ఈ సినిమా నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్, దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు గార్లకు హ్యాట్సాఫ్' అని కథానాయకుడు నందమూరి బాలకృష్ణ అన్నారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సమర్పణలో శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన 'ఆదిత్య 369' సినిమా ఈనెల నాలుగోతేదీన రీ రిలీజ్ కానుంది. 34 సంవత్సరాల తర్వాత 4ఓ డిజిటలైజేషన్, 5.1 సౌండ్‌తో ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. హైదరాబాద్‌లో జరిగిన ప్రీ రిలీజ్ వేడుకలో బాలకృష్ణ మాట్లాడారు. వీడియో బైట్‌ను సింగీతం శ్రీనివాసరావు విడుదల చేశారు. అతిథులుగా బాబీ, అనిల్ రావిపూడి తదితరులు పాల్గొన్నారు.

'మ్యాడ్‌స్క్వేర్'కు ప్రేక్షకులు బ్రహ్మరథం : కళ్యాణ్‌శంకర్

"మ్యాడ్'కి రెట్టింపు వినోదం 'మ్యాడ్‌స్క్వేర్'తో అందిస్తున్నాం. ప్రేక్షకులు కూడా అలాగే ఫీలవుతున్నారు. మేము స్వయంగా కొన్ని థియేటర్లకు వెళ్లిచూశాం. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ మా సినిమా చూసి బాగా ఎంజాయ్‌చేస్తున్నారు. 'మ్యాడ్' ఎక్కువగా యువతకి చేరువైంది. కానీ 'మ్యాడ్‌స్క్వేర్' చిత్రాన్ని యువతతోపాటు కుటుంబ ప్రేక్షకులు కూడా ఆదరిస్తున్నారు. మొదటిరోజు నుంచే బాగా కలెక్షన్లు వస్తున్నాయి. 'పెద్ద కథ ఆశించి సినిమాకు రాకండి. సరదా నవ్వుకోవడానికి రండి' అనే ముందే చెప్పటం బాగా ప్లస్ అయ్యింది. సినిమా ఎలా ఉండబోతోందో ముందే చెబితే ప్రేక్షకులు ఆ అంచనాలతో థియేటర్‌కు వస్తారు. రాజమౌళి గారు కూడా సినిమా మొదలు పెట్టే ముందు కథా ఇలా ఉండబోతుంది అని చెప్తుంటారు. అలా చెప్పటం వల్ల ప్రేక్షకులను మనం ముందే ప్రిపేర్ చేసినట్టు అవుతుంది. మొదట్లో సెకండ్ హాఫ్ డల్ అయ్యిందనే మాటలు వచ్చాయి. అయితే తర్వాత షోల నుంచి ఫస్ట్ కంటే సెకండాఫ్ ఇంకా ఎక్కువ ఎంజాయ్ చేస్తున్నారు. సునీల్, మురళీధర్ గారికి మధ్య వచ్చే సన్నివేశాలను చూసి ఫ్యామిలీ ఆడియన్స్ బాగా నవ్వుకుంటున్నారు ఆంథోనీ క్యారెక్టర్‌కి కూడా మంచి స్పందన లభిస్తోంది' అని దర్శకుడు కళ్యాణ్ శంకర్ అన్నారు. 'మ్యాడ్'కి సీక్వెల్‌గా రూపొందిన 'మ్యాడ్‌స్క్వేర్'లో నార్నె నితిన్, సంగీత్‌శోభన్, రామ్‌నితిన్ ప్రధాన పాత్రలు పోషించారు. శ్రీకర స్టూడియోస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయిసౌజన్య నిర్మించారు.

రాజ్‌గిర్‌లో హాకీ ఆసియా కప్

బిహార్ స్పోర్ట్స్ అథారిటీతో హాకీ ఇండియా ఎంఓయు

పట్నా : ఈ ఏడాది భారత్ వేదికగా జరగనున్న హాకీ ఆసియా కప్ టోర్నమెంట్‌కు బిహార్‌లోని రాజ్‌గిర్ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 7 వరకు ఆసియా కప్ హాకీ టోర్నీ జరగనుంది. ఈ మేరకు బిహార్ స్టేట్ స్పోర్ట్స్ అథారిటీతో హాకీ ఇండియా ఎంఓయు ఒప్పందం కుదుర్చుకుంది. ఇటీవల 2024 మహిళల ఆసియా చాంపియన్స్ ట్రోఫీకి విజయవంతంగా ఆతిథ్యం అందించిన రాజ్‌గిర్‌లో ఇది రెండో మేజర్ టోర్నమెంట్ కానుంది. 12వ ఆసియా కప్‌లో ఆతిథ్య భారత్ సహా పాకిస్థాన్, జపాన్, దక్షిణ కొరియా, చైనా, మలేషియాలు పోటీపడనున్నాయి. ఆసియా హాకీ ఫేడరేషన్ నిర్వహించే అర్హత టోర్నమెంట్ నుంచి మరో రెండు జట్లు అర్హత సాధించనున్నాయి. ఆసియా కప్ విజేత నేరుగా 2026 ఎఫ్ఐహెచ్ హాకీ ప్రపంచకప్‌కు అర్హత సాధించనుంది.

ఒత్తిడిని తగ్గించేందుకు క్రీడలు దోహదం

- కమాండెంట్ శంకరరావు

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

పోలీసుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు, శారీరక ధృడత్వాన్ని పెంచేందుకు క్రీడలు దోహదపడతాయని విజయవాడ జోన్ కమాండెంట్ ముద్దాడ శంకరరావు పేర్కొన్నారు. ఉగాది పండగను పురస్కరించుకుని గత రెండు రోజులుగా నిర్వహించిన ఎస్‌పిఎఫ్ పోలీసుల ఆటల పోటీల్లో విజేతలకు ఆయన బహుమతులు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ.. నిత్యం పని ఒత్తిడిలో ఉండే స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరకంగా, మానసికంగా ఉత్సాహంగా ఉంటారని తెలిపారు. డాక్టర్ అగర్వాల్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో నిర్వహించిన ఈ ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి, ఆయన ట్రోఫీలు, మెడల్స్, జ్ఞాపికలు, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించిన సిఎస్ఓ పివిఎస్ఎన్ మల్లిఖార్జునరావు, ఇన్‌స్పెక్టర్ మల్లవరపు వెంకటేశ్వర్లు, సింగూరు రమణను అభినందించారు. కార్యక్రమంలో అగర్వాల్ కంటి ఆస్పత్రి మేనేజర్ ఎం రమణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ముంబయి బోణీ

- నైట్‌రైడర్స్‌పై ఘన విజయం

ముంబయి : ఐపిఎల్ 18లో ముంబయి ఇండియన్స్ బోణీ చేసింది. సోమవారం డిఫెండింగ్ చాంపియన్ కొల్‌కత నైట్‌రైడర్స్‌పై అన్ని విభాగాల్లోనూ రాణించిన ముంబయి 8 వికెట్లతో ఘన విజయం సాధించింది. కొల్‌కతా విధించిన 117 పరుగులు లక్ష్యాన్ని ముంబయి ఇంకా 43 బంతులు మిగిలి ఉండగానే రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి చేధించింది. స్వల్ప లక్ష్య చేధనలో ఓపెనర్ రోహిత్ శర్మ (13) నిరాశ పర్చినా, కెప్టెన్ ర్యాన్ రిక్లెటన్ అర్ధ సెంచరీతో (62, 41 బంతుల్లో 5 సిక్స్‌లు, నాలుగు ఫోర్లు)తో అజేయంగా నిలిచాడు. విల్ జాక్స్ 16 పరుగులు చేయగా, సూర్యకుమార్ యాదవ్ కేవలం 9 బంతుల్లోనే రెండు సిక్స్‌లు, మూడు ఫోర్లతో 27 పరుగులతో అజేయంగా నిలిచాడు. దీంతో ముంబయి 12.5 ఓవర్లలో 121 పరుగులతో ముంబయి విజయాన్ని అందుకుంది. సోమవారం మ్యాచ్‌లో ముందుగా టాస్ గెలిచిన ముంబయి ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాంటింగ్‌కు దిగిన నైట్ రైడర్స్ ముంబయి బౌలర్ల ధాటికి 16.2 ఓవర్లలో 116 పరుగులకే కుప్పకూలింది. ముంబయి బౌలర్లలు యువ పేసర్ అశ్వని కుమార్ (4/24) , దీపక్ చాహర్ (2/19) నిప్పులు చెరిగే ప్రదర్శనతో విజృంభించారు. పవర్‌ప్లేలోనే 41/4తో పీకల్లోతు కష్టాల్లో కూరుకున్న కోల్‌కత నైట్‌రైడర్స్ ఆఖర్లో రమణ్‌దీప్ సింగ్ (22, 12 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు), మనీశ్ పాండే (19, 14 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), రింకు సింగ్ (17, 14 బంతుల్లో 1 ఫోర్, సిక్స్) రాణించటంతో వంద పరుగుల మార్క్ దాటింది. భీకర ఫామ్‌లో ఉన్న ఓపెనర్ క్వింటన్ డికాక్ (1), పించ్ హిట్టర్ సునీల్ నరైన్ (0), కెప్టెన్ అజింక్య రహానె (11), స్టార్ బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్ (3) నిరాశపరిచారు. రఘువంశీ (26, 16 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) ఒక్కడే టాప్ ఆర్డర్‌లో ఫర్వాలేదనిపించాడు. విధ్వంసక బ్యాటర్ అండ్రీ రసెల్ (5) మరో మ్యాచ్‌లో తేలిపోయాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68